జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి  శనివారం 11 అక్టోబర్ 2025  సంపుటి : 15  సంచిక : 263  వెల: రూ.5  పేజీలు: 08  RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com

## పోర్టులు.. ఎయిర్ పోర్టులతో

# ఆర్థికాభివృద్ధి

- ఇథనాల్ ప్లాంట్లతో పర్యావరణానికి మేలు
- పశు పోషణతో పాడి రైతులకు లబ్ధి
- విశ్వసముద్ర గ్రూప్ కు చెందిన వివిధ ప్రాజెక్టులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- "నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి
- కష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివద్ధికి కీలకంగా మారతాయి.



**నెల్లూరు**

పోర్టులు, ఎయిర్ పోర్టులతో రాష్ట్రం ఆర్థికాభివద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర గ్రూపునకు చెందిన వివిధ ప్రాజెక్టులను శుక్రవారం సీఎం ప్రారంభించారు. ఇథనాల్ ప్లాంట్, నంద గోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్, పవర్ ఆఫ్ బుల్ ప్రాజెక్టులను సీఎం ప్రారంభించి.. పరిశీలించారు. నంద గోకులం లైఫ్ స్కూల్ విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి. కష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివద్ధికి కీలకంగా మారతాయి. దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుంది. - మిగతా3లో



## టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులతో రండి

### కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహం అందిస్తుంది

### అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులతో మంత్రి సవిత

**అమరావతి**

రాష్ట్రంలో టెక్స్ టైల్స్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహమందిస్తోందన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు మంత్రి సవితను శుక్రవారం అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులు కలిశారు. హిందూపురంలోని ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్స్ పార్క్ లో పెట్టుబడులకు ఆసక్తిచూపుతున్నట్లు - మిగతా3లో

## ఏపీలో రూ. 1,27,181 కోట్ల విలువైన ప్రాజెక్టులకు

# కేబినెట్ ఆమోదం

- 78,771 ఉద్యోగాల ఎంపికకూ గ్రీన్ సిగ్నల్
- అనంతపురం జిల్లా టేకులోడులో ఏరోస్పేస్ తయారీ పరిశ్రమ ఏర్పాటు
- టేకులోడులో ఏరోస్పేస్ - ఆటోమోటివ్ కాంపోనెంట్ తయారీ పరిశ్రమల స్థాపనకు ఆమోదం
- ఈ ప్రాజెక్టులు మొత్తం 5,800 కోట్ల రూపాయల పెట్టుబడి లక్ష్యంగా 6,646 మందికి ఉపాధి అవకాశాలు 56,353 ఉద్యోగ అవకాశాల కల్పన లక్ష్యంగా 8,186 కోట్ల రూపాయల పెట్టుబడులను అవకాశం కల్పిస్తూ ఈ కేటాయింపులు



**అమరావతి**

రాష్ట్రంలో రూ. 1,27,181 కోట్ల విలువైన ప్రాజెక్టులు, 78,771 ఉద్యోగాల భర్తీకి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు నిర్ణయాలను తీసుకున్నారు. ఆ వివరాలను సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. అనకాపల్లి జిల్లాలో అధునాతన కార్బన్ కాంప్లెక్స్ తయారీ, పలనాడు జిల్లాలో సిమెంట్ ప్లాంట్ మరియు గుడిపల్లి, అనంతపురం జిల్లా టేకులోడులో ఏరోస్పేస్ - ఆటోమోటివ్ కాంపోనెంట్ తయారీ పరిశ్రమల స్థాపనకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం 5,800 కోట్ల రూపాయల పెట్టుబడి లక్ష్యంగా - మిగతా3లో



## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై పిటిషన్లు

- కేంద్రానికి 'సుప్రీం' కీలక ఆదేశాలు..!
- పిటిషన్లపై స్పందన చెప్పాలంటూ కేంద్రానికి నాలుగు వారాల గడువు
- 2023 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు త్వరగా రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని పిటిషన్లు



## పిల్లలపై ఒత్తిడి పెరుగుతోంది

- నేటి పోటీ ప్రపంచంలో చాలా మంది ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారు
- విద్యార్థుల ప్రతిభను మించి వారిపై ఒత్తిడి చేస్తున్నారు
- తల్లిదండ్రులు ఆలోచనల్లో కూడా మార్పు రావాలి
- మానసిక వ్యాధులతో బాధ పడేవారి సంఖ్య పెరుగుతోంది
- మన దేశంలో 15 కోట్ల మంది మానసిక ఇబ్బందులతో బాధ పడుతున్నారు
- సమాజంపై కూడా వీరి ప్రభావం చాలా ఉంది




## త్వరలో దేశవ్యాప్తంగా 'సర్'

- వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో సర్ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం
- స్థానిక ఎన్నికలు, ఎన్నికలు జరుగనున్న, జరుగుతున్న రాష్ట్రాల్లో స్పెషల్ డ్రైవ్
- ఎన్నికల యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికలతో బిజీగా ఉందని.. దాంతో సర్‌పై దృష్టి పెట్టలేం
- వచ్చే ఏడాది అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే.



## లొంగిపోయిన మావోయిస్టు లీడర్లు

- కుంకటి వెంకటయ్య, మొగిలిచర్ల వెంకట్రాజు, తోడెం గంగ లొంగిపోయినట్లు డీజీపీ వెల్లడి
- సైద్ధాంతిక విభేదాల కారణంగా పోలీసులు ఇచ్చిన పిలుపుతో లొంగిపోయారన్న డీజీపీ
- ఇటీవలి కాలంలో 403 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడి

## 'అప్పుడు రూ. 99లకే "క్వార్టర్" ఇప్పుడు 99 పైసలకే ఎకరం భూమి'

- మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చెయ్యాలనే దుర్మార్గపు ఆలోచన
- వైఎస్సార్‌సీపీ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు
- గత ప్రభుత్వంలో 17 కళాశాలల్ని తీసుకువచ్చి ..ఐదు కళాశాలల్లో అడ్మిషన్లు పూర్తి చేసిన ఘనత మాజీ సీఎం వైఎస్



**కాకినాడ**

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చెయ్యాలనే దుర్మార్గపు ఆలోచన చంద్రబాబు చేశారని ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌సీపీ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు విమర్శించారు. ఈరోజు( శుక్రవారం, అక్టోబర్ 10) కాకినాడలో వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్యమ పోస్టర్‌ను - మిగతా3లో

# కేవీ పల్లెలో దారుణం చెల్లెలిపై అన్న అఘాయిత్యం, మగబిడ్డకు జన్మనిచ్చిన బాలిక

**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** సమాజంలో నానాటికీ అంతరించిపోతున్న నైతిక విలువలకు అద్దం పట్టే సంఘటన గురువారం పీలేరు నియోజకవర్గం కేవీపల్లె మండలంలో వెలుగు చూసింది. సోదరి బాగోగులు చూసుకోవాల్సిన సోదరుడు, కామంతో కళ్ళు మూసుకుపోయి, ఆమెపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఫలితంగా ఆ బాలిక గర్భం దాల్చడమే కాకుండా మగ బిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన బిడ్డను వదిలించుకోవాలని బంధువులు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టి, ఈ విషయం బయటకు వచ్చింది.బాలిక పరిస్థితి కేవీ పల్లెలోని ఓ గ్రామానికి చెందిన బాలిక (16) తండ్రికి పక్షవాతం సోకటంతో కొన్నేళ్లుగా మంచానికే పరిమితమై ఉన్నారు. కుటుంబ పోషణార్థం తల్లి గల్ఫ్ దేశాలకు వెళ్ళడంతో, ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై ఆమె పెద్దనాన్న కుమారుడు కన్నేశాడు. కొంతకాలంగా ఆమెను లొంగదీసుకుని అఘాయిత్యానికి పాల్పడుతున్నాడు. ఫలితంగా, బాలిక గర్భవతిగా మారింది.ఇరుగు పొరుగు, సమీప బంధువులు బాలిక శరీరంలో మార్పులను గమనించి, ఆమెను మూడు రోజుల క్రితం పీలేరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి వైద్యురాలి వద్దకు తీసుకెళ్లారు. ఇక్కడ, బాలిక గర్భవతిగా ఉన్న విషయం తెలిసింది. ఆమెకు గట్టిగా అడిగిన వారు, జరిగిన అఘాయిత్యాన్ని వివరముగా తెలియజేశారు. బాలికకు కాన్పు చేయాలని వైద్యురాలి అభ్యర్థనతో, ఆమె ఆసుపత్రిలో జాయిన్ అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న సోదరుడు గ్రామం నుంచి ఉడాయించాడు. అతని తరపు వారు ఆసుపత్రికి చేరుకుని బాలిక వద్ద ఉన్న వారితో మంతనాలు ప్రారంభించారు. పుట్టిన బిడ్డను పీలేరులో వదిలించమని, బాలికను అలా పాలనలో ఉంచాలని ప్రయత్నించగా, అందరూ సమ్మతించి, ప్రసవం తర్వాత గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ జరుపుకోవచ్చునని తీర్మానించారు. ఈ నేపథ్యంలో బాలిక బుధవారం రాత్రి మగ బిడ్డకు జన్మనిచ్చింది. సాధారణ ప్రసవం అయినప్పటికీ, పీలేరులో ఉంటే ఇబ్బందులు ఎదురవుతాయన్న ఆలోచనతో, బాలికను మరియు బిడ్డను గురువారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసి స్వగ్రామానికి తీసుకెళ్లారు. పుట్టిన బిడ్డను ఎవరికైనా అప్పగించాలనే సంప్రదింపులు జరిగాయి. సామాజిక మాధ్యమాల్లో సంఘటన వైరల్ కావడంతో, అధికారులు ఉలిక్కిపడ్డారు. పోలీసులు, ఐసీడీఎస్ అధికారులకు మొదట సమాచారం అందలేదు. ఐసీడీఎస్ అధికారులు గురువారం సాయంత్రం స్పందించి, బాలిక స్వగృహం మరియు ప్రైవేట్ ఆసుపత్రిలో పరిశీలనలు చేసి,



కాన్పు నిజమేనని ధృవీకరించారు. బాలికకు కాన్పు చేయడానికి వచ్చినప్పుడు పోలీసులు, ఐసీడీఎస్ అధికారులు సమాచారం లేకుండా దాచిపెట్టడం, ప్రసవం తర్వాత కనీస సమాచారం ఇవ్వక పోవడంపై పలు ప్రజాసంఘాలు తీవ్ర విమర్శలు చేశారు.ఎన్ఎస్ఎరీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమృతతేజ, డీబీఎస్ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు బద్దె భానుప్రకాశ్ అన్నారు: "బాలికపై జరిగిన అఘాయిత్యానికి పాల్పడిన యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.

# ఎక్సైజ్ సీఐ హిమబిందుపై వేటు

**దర్యాప్తు ముమ్మరంజిల్లా వ్యాప్తంగా ఉలిక్కిపడిన బెల్ట్ షాపులు**

**ఇంచార్జ్ సస్పెన్షన్ తోటిడిపి కీలక నేతల్లో భయం భయం**

**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** కూటమి ప్రభుత్వంలో తాజాగా అన్నమయ్య జిల్లా మొలకల చెరువులోనూ, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం లోను వెలుగు చూసిన నకిలీ మద్యం తయారీ కేంద్రాల మంట ఇంకా ఆరలేదు. ఇప్పటికే ఆ మంటల కారణంగా అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై సస్పెన్షన్ వేటు పడింది. అధికారుల దర్యాప్తులో భాగంగా సంబంధిత ఎక్సైజ్ సీఐ హిమబిందుపై కూడా వేటు వేశారు. ఒక్కసారిగా దర్యాప్తులోకి దిగిన అధికారులు లోతులను వెతుకుతున్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మద్యం పాలసీకి కొందరు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నా.. ఇందులో అధికార పార్టీ నాయకుల పాత్ర లేకుండా ఉంటుందా? అన్నది సర్వత్రా చర్చగా మారింది. ఇప్పటికే అన్నమయ్య జిల్లాలో అధికారంలో ఉన్న కొందరు నాయకులు ఇసుక వ్యాపారాలలో అక్రమంగా కోట్ల రూపాయల సంపాదిస్తున్న సంగతి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉన్నట్టు సమాచారం. అధికార పార్టీకి చెందిన నాయకులు పరిస్థితులు తమను దాటిపోవులే అన్న అతి నమ్మకంతో ఆదాయ వనరులను పెంచుకునే పనులు ప్రారంభించినట్టు విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఎవరికీ అనుమానం రాకుండా మొలకలచెరువులోని ఓ మద్యం గోడౌన్ లోనే అక్రమ మద్యం తయారీ కేంద్రాన్ని ప్రారంభించి వందల కోట్ల రూపాయల వ్యాపారం చేసినట్టు విమర్శలు ఉన్నాయి. అక్కడ తయారైన మద్యాన్ని నిఘా అధికారుల కళ్ళుగప్పి అన్నమయ్య జిల్లాలోనే కాకుండా అనంతపురం, చిత్తూరు జిల్లాలకు కూడా సరఫరా చేసినట్టు సమాచారం. అన్నమయ్య జిల్లాలో ప్రతి మండలానికి 200కు తగ్గకుండా బెల్ట్ షాపులు నడుస్తున్నాయని విమర్శలు గుప్పుమంటున్న నేపథ్యంలో జిల్లా మొత్తం 15 వేలకు పైగా ఉన్న బెల్టు షాపులే ఆదాయ వనరుగా ఎంచుకున్న అక్రమ మద్యం వ్యాపారులు గుట్టు చప్పుడు కాకుండా అతి చౌకగా లభించే మద్యం బ్రాండ్ ను నకిలీ బాటిళ్లు తయారు చేసి పల్లెలకు ముమ్మరంగా సరఫరా చేసినట్టు విమర్శలు ఉన్నాయి. అసలేదో నకిలీ ఏదో గుర్తుపట్టలేని గ్రామీణ ప్రాంతంలోని బెల్టు షాపులు యజమానులు తమకు చౌకగా వచ్చిన మద్యాన్ని ఎడాపెడా అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కసారిగా రెండు రోజుల క్రితం మొలకలచెరువులో బయటపడిన నకిలీ మద్యం తయారీ కేంద్రం గుట్టు రట్టు కావడంతో జిల్లాలో వేలాదిగా ఉన్న బెల్టు షాపులు ఉలిక్కిపడ్డాయి. ఎక్సైజ్ సీఐ వేటు ములకలచెరువులో ఇటీవల నకిలీ మద్యం తయారీ పావరాన్ని గుట్టు రట్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు పది మందిని అరెస్టు చేసి నలుగురి కోసం గాలిస్తున్న సంగతి తెలిసిందే.. పరారీలో ఉన్న ఒకరైన కట్ట రాజును ఇబ్రహీంపట్నంలో అదుపులోకి తీసుకొని ములకలచెరువు ఎక్సైజ్ స్టేషన్కు తీసుకువచ్చి విచారిస్తున్నట్లు సమాచారం. అత్యంత వేగంగా లోతుగా జరుగుతున్న దర్యాప్తులో నకిలీ మద్యం తయారీలో అరెస్ట్ అయిన వారితో పాటు మరికొంతమందిని కేసులో చేర్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందని మిగిలిన నిందితుల కోసం ఎక్సైజ్ సిబ్బంది గ్రూపులుగా విడిపోయి గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నకిలీ మద్యం తయారీని గుర్తించడంలో అలసత్వం కారణంగా ములకలచెరువు ఎక్సైజ్ సీఐ హిమబిందుపై వేటు వేశారు . హిమబిందును విజయవాడ ఎక్సైజ్ కమిషనర్ ఆఫీసుకు అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. హిమబిందు స్థానంలో లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సీఐ కిషోర్ను నియమించారు. టిడిపి ఇన్చార్జ్ సస్పెన్షన్తో ఆ పార్టీ కీలక నేతల్లో వణుకు రాష్ట్రంలో సంచలనం రేపుతున్న నకిలీ మద్యం తయారీ రాకెట్ గుట్టురట్టై.. దర్యాప్తు ముమ్మరం కావడంతో అటు రాజకీయంగాను ఇటు అధికారులలోను వికెట్ల పైన వికెట్లు పడిపోతున్నాయి. రెండు రోజుల క్రితం తంబళ్లపల్లె టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై సస్పెన్షన్ వేటు వేయగా.. మంగళవారం ఎక్సైజ్ సీఐపై బదిలీ వేటు వేశారు. ఈ దర్యాప్తు ఏరకంగా మలుపు తిరిగి ఎవరెవరి మెడలకు చుట్టుకుంటుందోనని టిడిపిలోని కొందరు కీలక నేతలు వణికిపోతున్నారు. ఈ కేసుతో తమకు ఎటువంటి సంబంధం లేదని రుదువు చేసుకోవడానికి కొందరు నానా తండాలు పడుతున్నారు. కేసులో ఉన్న నిందితుల ద్వారా పలు రకాల ప్రకటనలు గుప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా తంబళ్లపల్లి నియోజకవర్గంలో జరిగిన ఈ సంఘటన ఆ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ జయచంద్ర రెడ్డి కి మెడకు బలంగా చుట్టుకునే అవకాశాలు లేకపోలేదని పలువురు అంటున్నారు. ఈ కేసులో ఏ వన్ నిందితుడు జనార్ధన రావుకు జయచంద్రారెడ్డికి బలమైన సంబంధాలు ఉన్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబుతో వారిరువురూ ఉన్న ఫోటోలే సాక్షాభూతాలుగా నిలుస్తున్నాయని పలువురు అంటున్నారు. లిక్కర్ వ్యాపారంలో అపార అనుభవం ఉన్న జయచంద్రారెడ్డికి ఆయన స్నేహితులు బంధువులు గా చెప్పుకునే కొందరు మొలకలచెరువు ఇబ్రహీంపట్నం లలో వెలుగు చూసిన నకిలీ మద్యం తయారీ కుంభకోణంలో నిందితువులుగా ఉండడం జయచంద్రారెడ్డికి శాపంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా ఈ నకిలీ మద్యం తయారీ రాకెట్ కు కూటమి ప్రభుత్వంలో సహకరించిన కీలక నేతల మెడకు చుట్టుకోకుండా వదలే ప్రసక్తే లేదని పలువురు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన మద్యం పాలసీని తుంగలో తొక్కిన ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నట్టు సమాచారం. మొలకల చెరువులో తయారైన నకిలీ మద్యం అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోను గ్రామీణ ప్రాంతాలకు చేరినట్టు విమర్శలు ఉన్నాయి. ప్రధానంగా రాయచోటికి చుట్టుపక్కల గల మండలాలలో మొలకలచెరువులో తయారైన అక్రమ మద్యం బాటిళ్లు బెల్టు షాపుల్లో బెల్టు షాపుల్లోఅధికారులకు లభించినట్టు విశ్వసనీయ సమాచారం. దీనిని బట్టి పరిశీలిస్తే వందల కోట్ల రూపాయలు వ్యాపారం నకిలీ మద్యం ద్వారా సాగించి సొమ్ము చేసుకున్న వారితో పాటు వారికి సహకరించిన అధికార పార్టీలోని కొందరు కీలక నేతల పైన కూడా దర్యాప్తు జరిగే అవకాశాలు లేకపోలేదని విశ్లేషకులు చెబుతున్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ బర్నింగ్ సమస్య కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనిపై దృష్టి సారించి దీని వెనక సూత్రధారులు పాత్రధారులు ఎవరో తెలుసుకొని వారిపై కూడా వేటు వేయడానికి సంసిద్ధులవుతున్నట్లు తెలుస్తోంది. రోజు రోజుకు మలుపు తిరుగుతున్న నకిలీ మద్యం తయారీ కేసు వలలో ఇంకా ఎన్ని చేపలు చిక్కుతాయో.. చిక్కిన వాటిలో వలలను తెంచుకొని ఎన్ని బయటపడతాయో వేచి చూడాల్సి ఉంది.

# కర్నూలు వైయస్సార్ సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ రిలీజ్









**వైకాపా రాష్ట్ర రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు**

**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 10** వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన కర్నూలు జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు,కర్నూలు నంద్యాల జిల్లాల కోఆర్డినేటర్ గంగుల ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ రద్దు చేయాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ పోస్టర్ ను రిలీజ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో గ్రామస్థాయి కమిటీలు పూర్తిచేయాలని, మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి గ్రామంలో రచ్చబండ ద్వారా తెలియజేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారులి మాట్లాడుతూ మా పత్తికొండ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం చేస్తూ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలకు తెలియజేస్తూ సంతకాల సేకరణ చేపడతామని తెలియజేశారు. రాబోవు రోజుల్లో మనమందరం మళ్లీ జగనన్న ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలంటే ప్రతి గ్రామంలో ఉన్న నాయకుడు కార్యకర్త దగ్గర నుంచి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి గారు, మాజీ ఎంపీ బుట్టా రేణుక గారు, జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి గారు, కర్నూల్ నగర మేయర్ బి వై రామయ్య గారు, మాజీ ఎమ్మెల్యేలు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి గారు,సాయి ప్రసాద్ రెడ్డి గారు, మణి గాంధీ గారు, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి గారు, మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి గారు, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మంత్రాలయం ప్రదీప్ రెడ్డి, కోవెలకుంట్ల కర్రా హర్షవర్ధన్ రెడ్డి, పత్తికొండ రామచంద్రారెడ్డి, కర్నూల్ అసద్ అలీఖాన్ ,తెర్నేకల్ సురేందర్ రెడ్డి మరియు రాష్ట్ర పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సిజె గవాయి పై దాడిని కండిస్తున్న కర్నూలు ఎమ్మార్పీఎస్ నాయకులు



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 10** మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి గారి పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనలు ఉద్యమాలు చేయాలని ఈనెల 22న చలో హైదరాబాదు. అలాగే 23న చలో అమరావతి 24న చలో చెన్నై 25న బెంగళూరు ప్రతిచోట పెద్ద ఎత్తున భారీ నిరసన ప్రదర్శనలు చేపడతామని ఎమ్మార్పీఎస్. ఎం ఎస్ పి వి హెచ్ పి ఎస్ ఎం ఎస్ పి అన్ని సంఘాల తో కలిసి భారీ ఎత్తున ర్యాలీలు సభలు ధర్నాలు చేయాలని దానికి సంబంధించి ఈరోజు కర్నూల్ నగరంలో అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అన్ని సంఘాలతో నిసర కార్యక్రమం తెలిపారు ఈ కార్యక్రమంలో. కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ అండ్ ఎం ఎస్ పి జిల్లా ఇన్చార్జిలు పులి గుంట గోపి మాదిగ. దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ. ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షుడు సుభాష్ చంద్ర బోస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆనంద్ మాదిగ రాజపూడి అదేవిధంగా బండారి హనుమంతు మాదిగ మనోజ్ మాదిగ కార్యకర్తలు పాల్గొన్నారు

## నక్కనబోయిన దుర్గా జగదీష్ కు జన్మదిన శుభాకాంక్షలు

**...అంకేం సురేష్ యూత్**



**జి.కొండూరు:( అక్టోబర్ 10 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం జి.కొండూరు కొత్తూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం ఐటీడీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి, నక్కన బోయిన దుర్గా జగదీష్ కు,తెలుగుదేశం పార్టీ నాయకులు,మైలవరం నియోజవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్ యూత్ సభ్యులు,బెజవాడ గణపతి,తదితరులు దుర్గా జగదీష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ నక్కనబోయిన దుర్గ జగదీష్ నిత్యం పార్టీ కోసం శ్రమించే వ్యక్తిగా, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వీరాభిమానిగా, పార్టీ కోసం తనవంతు పనిచేస్తున్నాడని తెలిపారు.

## వెల్దుర్తి సెక్టర్ 2 సెంటర్ చెర్లకొత్తూరు గ్రామం పోషణ మా కార్యక్రమం

**ఐసిడిఎస్ సిడిపిఓ లుక్ సార్ సూపర్వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో**







**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి అక్టోబర్ 10** సిడిపిఓ లుక్ సార్ మాట్లాడుతూ ఉబ్బకాయం గురించి తెలియజేయడం అయింది దీనిలో భాగంగా ఉప్పు చక్కెర తగ్గించి సమపాలంలో తగినంత తీసుకోవాలని ఆయిల్ ఫుడ్ బయట ఫుడ్ తీసుకోకూడదని మన ఇంట్లో తయారు చేసుకున్నవి మాత్రమే తీసుకోవాలని ఆరోగ్య సమస్యలు మెరుగుపడతాయని తెలియ జేయడమైనది గర్భవతులు బాలింతలు తల్లులకు 1000 రోజుల కేరు గురించి తెలిపారు సూపర్వైజర్ సరస్వతి మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆకుకూరలు కూరగాయలు పండ్లు చౌకో దొరికే అందుబాటులో ఉండే వాటిని తీసుకోవాలని తెలియజేయడం జరిగింది భేటీపడావో బేటిబచావో గురించి ఎంఎంపి స్కూల్ టీచర్ సుధాకర్ తెలియజేశారు బాలికలు రక్షిస్తాము చదివిస్తాం. బాలికల చదివే విద్యార్థి ఈ కార్యక్రమంలో ఆటల పోటీలు జరిపి బాలికలకు మొదటి రెండవ మూడవ బహుమతి అందించారు ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్త వరలక్ష్మి పి మద్దమ్మ పి పద్మావతి బి మహేశ్వరి డి పద్మావతమ్మ నాగమద్దమ్మ హెల్పర్స్ స్రవంతి వెంకటేశ్వరమ్మ గ్రామ ప్రజలు తల్లిదండ్రులు పిల్లలు బాలింతలు మొదలగు వారు పాల్గొన్నారు

## అనంతపురం ఈడిగపల్లె లో ప్రజలు, కార్యకర్తలతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 10 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం ఈడిగపల్లె లో శుక్రవారం రాత్రి ప్రజలు, కార్యకర్తలతో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మమేకమయ్యారు.అందరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలుకరిస్తూ, వారి కష్టాలను అడిగితెలుసుకున్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, నాయకులకు ఏ కష్టం వచ్చినా తోడుగా వుంటానన్నారు. గ్రామ పార్టీకార్యకర్తలు, నాయకులతో ఆయన పలు అంశాలపై చర్చించారు. సమిష్టిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని శ్రీకాంత్ రెడ్డి కోరారు.వైస్ ఎంపిపి సమరసింహారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే వివాహ వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి చౌటపల్లె లో జరిగిన లక్ష్మయ్య కుమారుని వివాహ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.

# ఎస్సీ ఎస్టీలకు ఎక్కడా అన్యాయం జరగరాదు

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**రాయచోటి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఎస్సీ ఎస్టీలకు ఎక్కడా అన్యాయం జరగరాదని జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగాతొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి తో కలసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండకింద మనోహర్, పాలకుంట శ్రీనివాసులు, గంపల వెంకటరమణ, సత్యాల రామకృష్ణ, జిల్లెల రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన కేసులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ ను, డీఎస్పీ లను ఆదేశించారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని అభివృద్ధి చెందే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కి సంబంధించిన జాబితాను ఉమ్మడి జిల్లాలైన కడప, చిత్తూరు నుండి రెండు వారాలలో నివేదికలు తెప్పించుకొని పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వాల్మీకి పురం కు సంబంధించి ఎస్సీ ఎస్టీ కుటుంబాలు దాదాపు 600 కుటుంబాలు ఉన్నాయని స్మశాన వాటికలు లేక నిమ్మనపల్లి రోడ్డు లోని బహుధానధిలో ఖననం చేయడం జరుగుతున్నదని వర్షాలు పడితే చాలా ఇబ్బందులు గురి కావాల్సి వస్తున్నదని వీలైనంత త్వరగా స్మశాన వాటికను స్థలాన్ని కేటాయించాలని డివిఎంసి కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కోరారు. దీనికి సంబంధించి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. ప్రతి నియోజకవర్గం, మండలం స్థాయిలో క్రమం తప్పకుండా సివిల్ రైట్స్ డే తప్పకుండా జరిపి దానికి సంబంధించిన నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో అంబేద్కర్ గారికి ఆదర్శంగా తీసుకొని వారికి గౌరవించే విధంగా వారి పేరు పైన ఒక పెద్ద లైబ్రరీని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లా రాయచోటి కి ఒక గొప్ప చరిత్ర ఉందని ఇక్కడ చదివిన వారు ఆల్ ఇండియా సర్వీసెస్ లో నాకు తెలిసి చాలామంది ఉన్నారని ఇలాంటి పెద్ద లైబ్రరీ ఎప్పటి ద్వారా ఇంకా చాలామంది ఆల్ ఇండియా సర్వీసెస్ కు ఎంపిక అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయంలో ఒక లైబ్రరీ ఏర్పాటు చేసే విధంగా చూసి వాటి ద్వారా ఐఐటి, జేఈఈ, మెడికల్,బ్యాంకు, రైల్వే తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఏర్పాటు చేస్తే నిరుద్యోగ యువతీ యువకులకు మంచి తోడ్పాటు ఇవ్వడం జరుగుతుందని తద్వారా జిల్లాలో ఎక్కువ శాతం ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలపై జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దామోదర్ రెడ్డి వివరించగా ఆయా శాఖల నుండి హాజరైన అధికారులను జిల్లా కలెక్టర్ సంబంధిత



అంశాలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. చాలా అంశాలు పరిష్కరించబడ్డాయని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రెవెన్యూ మరియు పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులకు సంబంధించి ఎక్కడ అన్యాయం జరగకుండా పోలీస్ శాఖ తరపున చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని ఉన్నారు. అలాగే సైబర్ నేరాల, లోన్ ఫ్రాడ్ యాప్ ల, గురించి అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. మన చేతిలోని ఫోన్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అవగాహన లోపంతో వివిధ రకాల యాప్ లను వినియోగించి మోసపోవద్దని తెలియజేశారు. ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి దామోదర్ రెడ్డి,మదనపల్లె, రాజంపేట డివిజన్ల డిఎస్పీలు, డిఆర్డిఏ పిడి, వ్యవసాయ శాఖ అధికారి, డివిఎంసి కమిటీ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిస్తున్నారు

**ఎలక్షన్ కమిషన్ పై ఐదు కోట్ల మంది సంతకాల సేకరణ ప్రారంభమైంది**

**ఏఐసిసి, ఏపీ పి సి సి శ్రేణులు**

**రాయచోటి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో భాగంగా అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమీక్ష సమావేశం రాయచోటి పట్టణంలో అధ్యక్షుక్షుడు గాజుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి కార్యదర్శి గణేష్ కుమార్ యాదవ్, ఏపీ సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వల్లి లు హాజరయ్యారు. ఈ సమావేశం పార్టీ బలోపేతం నిర్మాణాత్మక చర్యలు మరియు గ్రామస్థాయిలో మరింత నిర్మాణాత్మక శక్తిగా కాంగ్రెస్ పార్టీని నిర్మించే దిశగా ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల ఉత్సాహం ఐక్యత పార్టీ పునర్జీవనానికి సంకేతంగా నిలిచింది. ఈ సందర్భంగా మస్తాన్ వల్లి మాట్లాడుతూ మీ ఇంట్లో ఎలక్షన్ కమిషన్ అనే ఏజెంటు మీ ఓట్లను దొంగతనం చేసి నరేంద్ర మోడీని గెలిపించాడు, 200 మంది విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ అసెంబ్లీ సెగ్మెంట్లో 1200 ఓట్లు ఒకే ఇంట్లో ఉన్నాయని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ తప్పు జరిగిందా రైట్ జరిగిందా అని చెప్పలేదు. మీలాంటి ఒక పాత్రికేయులు రాహుల్ గాంధీ చెప్పింది నిజమా కాదా అని ఎంక్వయిరీ చేస్తే నిజమని తేలింది. ఒక సింగిల్ బెడ్ రూమ్ వెస్ట్ బెంగాల్ నుంచి వచ్చే కూలి పని చేసుకునే వాళ్ళ ఇంట్లో 200 ఓట్లు అలాగే ఒకే వ్యక్తికి నాలుగు రాష్ట్రాల్లో ఓట్లు ఉన్నాయి. బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా ఓట్లు చేయడం కోసం నాలుగు ఐదు లక్షల్లో ఎలక్షన్లు పెడతారు ఇదంతా ఒక




పథకం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ పూర్తిగా దుర్మార్గం విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాడు 33 కేసులు ఇవాళ రాహుల్ గాంధీ మీద పెట్టారు, ప్రతిపక్ష నాయకుడు సీటు కూడా పార్లమెంటులో తీసేటటువంటి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇవాళ కాంగ్రెస్ పార్టీ లేకపోతే దేశ ప్రజాస్వామ్యం అంతమయి హిట్లర్ లాంటి పరిపాలనగా తయారవుతుందన్నారు, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం గానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గానీ నరేంద్ర మోడీ గురించి వ్యతిరేకంగా ఒక మాట మాట్లాడరు. మోడీ ఏ కాండిడేట్ పెడితే ఆ కాండిడేట్ కి ఓట్లు వేస్తారు. ఏ రాష్ట్రంలో అయినా అధికార ప్రతిపక్ష పార్టీలో ఉంటాయి కానీ ఈ రాష్ట్రంలో మాత్రం గల్లీలలో నువ్వు దొంగ,నువ్వు దొంగ అంటారు. ఢిల్లీలో ఇద్దరు దొంగలు ఆ పెద్ద దొంగకి మద్దతు పలుకుతాయన్నారు. దీనికి వ్యతిరేకంగా స్వయం ప్రతిపత్తి కలిగిన ఎలక్షన్ కమిషన్ పై 5 కోట్ల మంది సంతకాలను సేకరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్, జిల్లాలోని అన్ని నియోజకవర్గ కన్వీనర్లు, డిసిసి సెక్రెటరీ అమీర్ భాష, జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి నగర్ సుల్తానా, జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నకృష్ణ దర్బార్, రాయచోటి పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, ఖాదర్ ఖాన్, మహమ్మద్ రఫీ, సేవాదళ్ అమీర్ భాష, గిరిబాబు, షబ్బీర్, భాస్కర్ రెడ్డయ్య రాజు

# ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమం అన్నమయ్య జిల్లాకు ఒక వరం కానుంది

**20 పాయింట్ల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్**
**ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎంపిక కావడం సంతోషకరం**
**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**రాయచోటి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమం అన్నమయ్య జిల్లాకు ఒక వరం కానుందని 20 పాయింట్ల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో 20 పాయింట్ల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో కలిసి అక్టోబర్ 11న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించే ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని నాలుగు జిల్లాలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు. అన్నమయ్య జిల్లాకు అతి పెద్ద వరం వరించిందన్నారు. 'ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన' పథకంలో అన్నమయ్య జిల్లా కు చోటు లభించిందన్నారు. దేశంలో 100 ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో ఈ పథకం అమలు చేయనుండగా అందులో అన్నమయ్య జిల్లాకు చోటు లభించిందన్నారు. ఈ పథకానికి 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ఆరేళ్లపాటు ప్రతి ఏటా రూ.24,000 కోట్ల రూపాయలను కేటాయిస్తారన్నారు. ప్రతి రాష్ట్రం నుంచి కనీసం ఒక జిల్లాను ఈ పథకానికి ఎంపిక చేస్తున్నారన్నారు. వ్యవసాయంలో తక్కువ ఉత్పాదకత, క్లిష్టతర వ్యవసాయ పరిస్థితులు మరియు సగటున తక్కువ వ్యవసాయ రుణాలు తీసుకునే పరిస్థితులు ఉండే కనీసం ఒక జిల్లాను ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాగా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వ్యవసాయం ఉత్పాదకత పెంపు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటల మార్పు మరియు సానుకూల వ్యవసాయ పద్ధతులను అనుకరించేలా చేయడం, పంచాయతీ మరియు బ్లాక్ స్థాయిలో పంట కోత అనంతరం పంట నిల్వకు అవసరమైన చర్యలు, నీటి వనరుల లభ్యతను పెంచడం, స్వల్ప మరియు దీర్ఘకాలిక రుణాల లభ్యత అనే 05 లక్ష్యాలతో ఈ పథకం అమలవుతుందన్నారు. కేవలం వ్యవసాయ శాఖ మాత్రమే కాకుండా గ్రామీణ అభివృద్ధి, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, పశు సంవర్ధక, పాడి, మత్స్య తదితర రంగాలకు నీతి ఆయోగ్ నాబార్డ్ తదితర శాఖలు మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో రైతుల జీవితాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మొత్తం 11 శాఖలకు సంబంధించిన 36 కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు జోడించి 73 సూచికలలో కనీసం 46 సూచికల ఫలితాలను రాబట్టే విధంగా ఈ కార్యక్రమం అమలవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాకు చోటు లభించడం కోసం ఎంతో కృషి చేశానని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మరియు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి లేఖల ద్వారా తన అభ్యర్థనను తెలపడం జరిగిందని, తన అభ్యర్థనకు స్పందనగా ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రివర్యుల చొరవతో అన్నమయ్య జిల్లా ఈ పథకంలో భాగస్వామ్యం అయ్యింద న్నారు. తాను అన్నమయ్య జిల్లాను ఎంచుకోవడానికి కారణాలను వివరిస్తూ ఈ సంవత్సరం జనవరిలో కలెక్టరేట్కు




వచ్చి వివిధ ప్రభుత్వ పథకాలపై సమీక్ష చేసినప్పుడు అన్నమయ్య జిల్లా దయనీయస్థితి అర్థమైందని అన్నమయ్య జిల్లా భౌగోళిక మరియు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆకాంక్షిత జిల్లాలలో చోటు కల్పించేందుకు కృషి చేయాలని నిర్ణయించుకున్నాను అన్నారు. ప్రస్తుతం ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ అన్నమయ్య జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ప్రజలందరూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎంపిక కావడం సంతోషకరమని, ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఉద్యానవనం మరియు ఇతర అనుబంధ రంగాలు జిల్లాలో అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ఇరువైపులా ముళ్ళకంప తొలగింపు



**తిరువూరు:(సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ తొమ్మిదోవ వార్డులో పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా రహదారి ఇరువైపులా ఉన్న ముళ్ళకంపలను అలాగే మరియు పిచ్చి మొక్కలను తిరువూరు నగర పంచాయతీ పారిశుద్ధ సిబ్బందిచే తొలగించటం జరిగిందని, తొమ్మిదోవ వార్డ్ కౌన్సిలర్ మూడు దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ సెక్రటరీ బోల్లెపోగు ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలను కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్‌కు జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ప్రశంసలు.

- రివార్డ్ ప్రకటించిన ఎస్పీ

**మదనపల్లెలో బావిలో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడికి పునర్జన్మ ఇచ్చిన పోలీస్**



**మదనపల్లె అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో అత్యంత ధైర్యం, చాకచక్యం ప్రదర్శించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్ 1523 ఎస్.అమరనాథ్ ను జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఘనంగా ప్రశంసించారు తన విధి పట్ల అమరనాథ్ చూపిన నిబద్ధత, సాహసం ఎంతో మందికి ఆదర్శప్రాయమని ఎస్పీ గారు కొనియాడారు. బెంగళూరుకు చెందిన చెంగాచారి (26) తన భార్య శశి, కుమారుడితో కలిసి గురువారం మదనపల్లెలోని ఓ ప్రముఖ ఆలయానికి వచ్చారు. తిరిగి వెళ్లే క్రమంలో భార్యాభర్తలు గొడవపడటంతో, భార్య తిట్టిందన్న మనస్తాపంతో చెంగాచారి చేతి నరాలు కోసుకుని స్థానిక మడికయిల శివాలయానికి సమీపంలో ఉన్న ' కోడుగుడ్డు బావి' లో దూకి ఆత్మహత్యకు యత్నించాడు. బావిలోని చెట్ల కొమ్మలను పట్టుకుని రాత్రంతా సహాయం కోసం గట్టిగా అరుస్తున్న అతడిని ఉదయం అటుగా వెళ్తున్న పాదచారులు గుర్తించారు. అదే సమయంలో తన పిల్లలను స్కూలుకు తీసుకెళ్తున్న మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ డ్రైవర్, ఏఆర్ కానిస్టేబుల్ అమరనాథ్ విషయాన్ని తెలుసుకున్నారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా, వెంటనే తాడు సాయంతో బావిలోకి దిగి చెంగాచారిని సురక్షితంగా వెలికి తీసి ప్రాణాలు కాపాడారు. కానిస్టేబుల్ సాహసానికి "శభాష్ పోలీసన్నా" అంటూ స్థానికులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు, ఏఆర్ కానిస్టేబుల్ ఎస్.అమరనాథ్ ను అభినందిస్తూ"ప్రాణాలను పణంగా పెట్టి, సమయస్ఫూర్తితో ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ ను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విధి నిర్వహణలో అమరనాథ్ చూపిన సాహసం, నిబద్ధత ప్రశంసనీయం. మా పోలీస్ సిబ్బంది కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే కాకుండా, ఆపదలో ఉన్న పౌరులను కాపాడేందుకు కూడా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఈ సంఘటన రుజువు చేసింది. పోలీస్ శాఖకే గర్వకారణంగా నిలిచిన కానిస్టేబుల్ అమరనాథ్‌కు రివార్డు ఇవ్వాల్సిందిగా నిర్ణయించడం జరిగింది. ఇది జిల్లాలోని మిగతా పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను అన్నారు.

## కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందించే జీఎస్టీ తగ్గింపును ప్రజలందరూ వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రాయచోటి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే జిఎస్టి తగ్గింపును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. శుక్రవారం ఉదయం రాయచోటిలోని సాయి శుభ ఫంక్షన్ హాల్ లో జిల్లా వాణిజ్య పన్నుల శాఖ మరియు పరిశ్రమల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ వస్తువులకు జీఎస్టీ తగ్గింపు పై సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం మరియు ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, ప్రభుత్వాలకు ఆర్థికంగా నష్టమైనప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా జిఎస్టి తగ్గింపు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ఎలక్ట్రానిక్ వస్తువులైన ఫ్రిడ్జ్ మైక్రోవేవ్ ఓవెన్ టీవీలు వాషింగ్ మెషిన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తక్కువ ధరకే ప్రజలకు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సెల్ఫీ బూతు దగ్గర నిలబడి జిల్లా కలెక్టర్ సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాకు రక్షణ కల్పించండి




**ఇబ్రహీం పట్నం:(సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో నాగేశ్వరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఇబ్రహీంపట్నంలో నివాసం ఉంటున్న జరపల ఇందిర, ఆదిలక్ష్మిలు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ,మేము ఎస్టి సామాజిక వర్గానికి చెందిన వారిమని,అగ్ర కులం వారు ఉండే ప్రాంతంలో తాము నివాసం ఉండకూడదనీ, చీటి పోటి మాటలతో తమను మానసికంగా వేదిస్తున్నారని వారు తెలిపారు. తాము ప్రాణభయంతోనే నివాసం ఉంటున్నామని, వృద్ధ తల్లీ దండ్రులతో సొంత ఇంటిలో ఉండటానికి కూడా ఉండలేని పరిస్థితి ఉందని ఆమె ఏడుస్తూ తెలిపారు. పోలీస్ వారు స్పందించి తమను వేదిస్తున్న వారి పై చర్యలు తీసుకోని మాకు రక్షణ కల్పించండి అంటూ వారు కోరారు.

# మాదిగ దళ పోరాట సమితి (యండి పి ఎస్) ఆధ్వర్యంలో మాదిగల మేలుకొల్పు సమావేశం..

**మాదిగ దళ పోరాట సమితి (యం డి పిస్) చిత్తూరు జిల్లా నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్**

**గ్రామస్థాయి నుండి మాదిగల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా పనిచేయాలని దిశా నిర్దేశం చేసిన యండి పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్**

**చిత్తూరు జిల్లా అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలోని మాదిగ దళ పోరాట సమితి (యండిపిఎస్) కార్యాలయంలో చిత్తూరు జిల్లా మాదిగ దళ పోరాట సమితి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యండిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారికి మాదిగ దళ పోరాట సమితి (యండిపిఎస్) నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగలకు మాదిగ దళ పోరాట సమితి నాయకులు అండగా ఉంటూ గ్రామ స్థాయి నుండి మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించే దిశగా మనం అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఎక్కడ మాదిగలకు అన్యాయం జరిగిన వారి వెన్నంటే ఉంటూ వారికి మాదిగ దళ పోరాట సమితి నాయకులు అండగా ఉంటారని భరోసా కల్పించాలని జిల్లా వ్యాప్తంగా మాదిగలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా విను వెంటనే స్పందించి వారికి న్యాయం జరిగే విధంగా పోరాడాలని మాదిగ దళ పోరాట సమితి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. మీకు ఏ సమస్యలో ఉన్న నేను మీకు అండగా ఉంటానని ఎక్కడ కూడా మాదిగలకు అన్యాయం జరగకూడదని మాదిగలకు అన్యాయం జరిగితే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని మీరు మన జాతి బిడ్డల అభివృద్ధి కోసం పాటుపడుతూ ముందుకు వెళ్లాలని మన జాతి బిడ్డల అభివృద్ధి మన మాదిగ దళ పోరాట సమితి ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో (ఎం డి పి ఎస్) నాయకులు సివి. రమణ, దొడ్డి సురేష్,ఎద్దులపల్లి చెన్నకేశవులు, తిరుపతి జిల్లా గురుశంకర్ ప్రసాద్ మాదిగ, పీలేరు పురుషోత్తం, పుంగనూరు సీనియర్ నాయకులు నాగరాజు,బైరెడ్డిపల్లి రత్నం, పుంగనూరు వెంకటరమణ,



పీలేరు రామకృష్ణ వెంకటేష్, రమేష్, సుబ్బు, చిత్తూరు మొదలపల్లి వెంకటేష్,చిత్తూరు సీనియర్ నాయకులు చిట్టిబాబు, వెంకటరమణ, పీలేరు హరినాథ్,వంగిపురం రమణయ్య, కృష్ణయ్య, విజయ్ మరియు మాదిగ దళ పోరాట సమితి నాయకులు, మాదిగ జాతి బిడ్డలు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ పర్యటన విజయవంతం చేయండి



**కాకినాడ జిల్లా అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ కాకినాడ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కుమ్మరి శాలివాన సంఘం అధ్యక్షుడు పసలపూడి ప్రసాద్ రావు కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేషన్ చైర్మన్ హోదాలో ఈశ్వర్ తొలిసారిగా ఈనెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లాలోని పర్యటించనున్నారని చెప్పారు. 11వ తేదీ కాకినాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు ఈశ్వర్ చేరుకుంటారని అనంతరం ఆయనకు సంఘీయులు ఘన స్వాగతం పలికి చిరు సత్కారం నిర్వహించిన అనంతరం జగ్గంపేట, పెద్దాపురం నియోజకవర్గాలలో పర్యటిస్తారనితెలిపారు. 12వ తేదీన కాకినాడ రూరల్, కాకినాడ టౌన్లో పర్యటన అనంతరం పెనుమర్తి గ్రామానికి చెందిన కార్పొరేషన్ డైరెక్టర్ బీమాబత్తుల సత్యనారాయణ అభినందన సభ అనంతరం కాకినాడ జగన్నాథపురం కమ్యూనిటీ హాల్లో ఆత్మీయ సమావేశంలో ఈశ్వర్ పాల్గొంటారని తెలిపారు. 13వ తేదీన పిఠాపురం,ప్రత్తిపాడు నియోజవర్గాలు, 14వ తేదీన తుని నియోజవర్గంలోనూ ఆయన పర్యటించి కుమ్మరి వృత్తిదారుల సమస్యలు తెలుసు కోవడం తోపాటు, ఆత్మీయ సమావేశాలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పర్యటనలను కుమ్మరి శాలివాహన సంఘ సభ్యులు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు పసలపూడి ప్రసాదరావు కోరారు.

# పెద్దాపురం నవోదయలో ఘనంగా ముగిసిన ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు





**కాకినాడ జిల్లా అక్టోబర్ 10 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 4 నుండి 10 వరకు మానసిక ఆరోగ్య వారోత్సవాలు పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వారోత్సవాలు ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి పర్యవేక్షణలో కౌన్సిలర్స్ నగేష్, కృష్ణవేణి మానసిక ఆరోగ్యం,ఒత్తిడి నిర్వహణ మరియు మానసిక సమస్యలపై విద్యార్థులకు, తల్లిదండ్రులకి అవగాహన కల్పించారు. విద్యార్థులకు పోస్టర్ మేకింగ్,స్పాట్ డిబేట్ మరియు ఉద్వేగాల ప్రదర్శన వంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి, స్టాఫ్ నర్స్ బాయమ్మ,ధనలక్ష్మి(పీజీటీ–బయాలజీ), చక్రవర్తి (పీజీటీ – మ్యాథ్స్), సత్యనారాయణ (పీజీటీ – ఇంగ్లీష్ ) మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రాజు విద్యావేత్త నుండి రాజకీయ శిఖరం వరకు

**రాజంపేట అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఇది రాజంపేట తాలూకా మేధావి, జగన్ మోహన్ రాజు కథ. అతడు వచ్చింది విజ్ఞానం, విలువలు నిండిన నేపథ్యం నుండి. అన్ని ఉన్నా, అధికారం కోసం కాకుండా, నిస్వార్థంగా పార్టీ సిద్ధాంతమే పరమావధిగా పెట్టుకుని, కార్యకర్తగా పనిచేసి, శిఖరాన్ని చేరిన ఒక 'మాస్ లీడర్' ప్రస్థానం ఇది. తొలి అడుగులు: 'మేధావి'కి అవమానాలు జగన్ మోహన్ రాజు చదువులో, మేధస్సులో అగ్రస్థానం. అతడిని అందరూ 'సార్' అని పిలిచేవారు. కానీ, అతడు అధికారంలోకి రావాలని అనుకోలేదు. కేవలం, తాను నమ్మిన పార్టీ సిద్ధాంతం ప్రజలకు చేరాలనే నిబద్ధతతో పార్టీ కార్యకర్తగా చేరాడు. ఉన్నత విద్య, మంచి నేపథ్యం ఉన్నా. బూత్ లెవెల్లో పనిచేశాడు. అతడి విద్యా నేపథ్యం, ఆత్మవిశ్వాసం పాతతరం నాయకులకు అహంకారంగా కనిపించింది. "పుస్తకాలు చదువుకునేవాడికి, రాజకీయ ల్లో 'రా' కూడా తెలియదు. నీ మేధస్సు లెక్చరర్ గదికే పనికొస్తుంది, ప్రజల్లో కాదు!" అని పలువురు సీనియర్లు బహిరంగంగా అవమానించారు. 'ఇతడు కేవలం పార్టీని విశ్లేషించగలడు, నడిపించలేడు' అని వెక్కిరించారు. నిస్వార్థ సేవ: రాజంపేటలో విప్లవం "జ్ఞానం అనేది అధికారాన్ని ఆశించదు. కానీ, నిస్వార్థంగా పనిచేసే జ్ఞానం ముందు... అధికారం తలవంచక తప్పదు!" జగన్ మోహన్ రాజు అవమానాలను పట్టించుకోలేదు. తన మేధస్సును, వాక్చాతుర్యాన్ని కేవలం పార్టీ బలోపేతం కోసమే ఉపయోగించాడు. పార్టీ సిద్ధాంతాలను సామాన్యులకు అర్థమయ్యేలా వివరించాడు. అతడి ప్రసంగం ఒక ఉద్వేగం, అతడి విశ్లేషణ ఒక విప్లవం! పదవి ఆశ లేకుండా, కేవలం పార్టీ కార్యకర్తగా అతడు రాజంపేటలో గ్రామగ్రామాన పనిచేసిన విధానం, పార్టీకి ఒక కొత్త దిశానిర్దేశం చేసింది. ఆ నిస్వార్థ సేవ, ఆ జ్ఞానం చివరకు అధినాయకత్వపు దృష్టిని ఆకర్షించింది. 'నిజమైన నాయకుడి లక్షణం... అతడి వినయం, నిబద్ధత' అని అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు రాజు గారినిఅక్కున చేర్చుకున్నారు. శిఖరం చేరిన 'విద్యావేత్త': పార్లమెంట్ అధ్యక్షుడు! విద్య, నిబద్ధత కలగలిసి జగన్ మోహన్ రాజును నేడు అత్యున్నత శిఖరాలకు చేర్చింది. ఆ విద్యావేత్త నేడు: 1.పార్లమెంట్ అధ్యక్షుడిగా. 2. రాజంపేట తాలూకా ఇన్‌చార్జిగా పార్టీకి వెన్నెముకగా నిలిచాడు. అతడి వ్యక్తిగత ఎజెండా ఏనాడూ లేదు, నేటికీ



లేదు. అతడి ఏకైక లక్ష్యంనిరంతరం పార్టీ, పార్టీ కార్యకర్తలు. తన జ్ఞానాన్ని, మేధస్సును పార్టీకి ఆయుధంగా మారుస్తున్నాడు. కలుపుకొనిపోవడం: ప్రతీకారం లేని నాయకుడు జగన్ మోహన్ రాజు నాయకత్వంలో అత్యంత ఉత్తేజపరిచే అంశంతనను వెక్కిరించిన వారిని కలుపుకొని పోవడం. ఒకప్పుడు తనను "లెక్చరర్ గదికే పనికొస్తావు" అని అవమానించిన సీనియర్ నాయకుడిని పిలిచి, అతడిని ఒక కీలకమైన కమిటీకి ఛైర్మన్‌గా నియమించాడు. జగన్ మోహన్ రాజుజ్ఞానం, నిబద్ధత కలిసి ప్రజల్లోకి వస్తే, రాజకీయ చరిత్ర ఎలా మారుతుందో చెప్పడానికి నిదర్శనం!

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాం కోటి





**వెస్ట్ గోదావరి అక్టోబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా స్టాంప్ రిపోర్టర్)** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పాలకొల్లు వైస్సార్సీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళి కృష్ణంరాజు పాల్గొన్నారు. పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త గుడాల గోపి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. స్టేట్, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# చంద్రబాబు గారిది పారదర్శక పాలన

**లిక్కర్ మాఫియాలో ఎంతటి వారినైనా ఉపేక్షించని కూటమి ప్రభుత్వం**

**తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఎవరు తప్పు చేసినా ఉపేక్షించని సీఎం చంద్రబాబు నాయుడు**

**వైసీపీ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు**

**రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమ్మర్తి జగన్మోహన్ రాజు**

**రాజంపేట అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** జగన్ అసెంబ్లీకి వెళ్లడు, ప్రతిపక్షం లేదు మనుగడ, ఉనికి కోసం ఆరాటపడుతున్న వైసిపి. ఒక్క అవకాశం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు ఆర్థిక వ్యవస్థను దెబ్బ కొట్టారు ప్రజలను లూటీ చేసి, పాలనను అస్తవ్యస్తం చేశారు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు తప్పు చేస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదు అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లడని, ప్రతిపక్ష హోదా కోసం అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారు విమర్శించారు. శుక్రవారం మదనపల్లిలోని రాజంపేట టిడిపి పార్లమెంట్ కార్యాలయం లో చమర్తి మాట్లాడుతూ. వైసిపి నాయకులు, ఆ పార్టీ అధినేత మనుగడ, ఉనికి కోసమే ఆరాటపడుతున్నట్లు తెలిపారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేసి, పాలనను అస్తవ్యస్తం చేశారని ఆగ్రహం చెందారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎక్కడ చూసినా భూ కబ్జాలు, లిక్కర్, మైనింగ్ మాఫియా, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, అరెస్టులు తప్ప అభివృద్ధి ఏమి చేయలేదన్నారు. 16 నెలల కూటమి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అభివృద్ధి, సంక్షేమమే నడుస్తున్నట్లు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నట్లు తెలియజేశారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ బ్రాండ్ అంబాసిడర్ గా గుర్తింపు తెచ్చుకున్నట్లు కొనియాడారు. ధరలను అదుపు చేయడం వల్ల సామాన్యులకు పెను భారం తగ్గిందన్నారు. తగ్గిన జీఎస్టీ వల్ల ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరిందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేగవంతంగా అభివృద్ధి చెందుతుంటే ఇది చూసి ఓర్వలేని వైసిపి నాయకులకు ఏమి మాట్లాడాలో, ఏమి చేయాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అనుక్షణం



అభివృద్ధిని అడ్డుకుంటే రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఒక సీటు కూడా రాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మెడికల్ కళాశాల పేరుతో వైసిపి నాయకులు చేస్తున్న నిరసనలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో ఉండి ఏదైనా తప్పు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఉపేక్షించరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, రాటకొండ మధుబాబు, బీసీ నాయకులు త్యాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు, దుర్గ, పూల మురళి, విజయమ్మ, శ్యామల,టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరువూరు జయ కృష్ణ ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



**తిరువూరు:(సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు జయ కృష్ణ హాస్పిటల్ అధినేత ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పిన్నమల్లి నాగేశ్వరావు ఆధ్వర్యంలో సీనియర్ అనుభవికులైన వైద్యులచే అరుదైన శస్త్ర చికిత్స యువకుడి శరీరమును గాలి బ్లాడర్ లో పెద్దరాయి లాప్రోస్కోప్ ద్వారా ఆపరేషన్ చేసి తొలగించడం జరిగిందని,డాక్టర్ నాగేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ పిన్నమల్లి నాగేశ్వరరావు మా వద్ద అన్ని రకముల వైద్య సేవలు అందించబడతాయని, ముఖ్యంగా లాప్రోస్కోప్ ద్వారా ఆపరేషన్లు చేయబడునని,24 గంటల వైద్య సేవలు అందించి ఆసుపత్రిలో మేము అందుబాటులో ఉండటం జరుగుతుందని ,పేషంట్ భద్రతే మా ముఖ్యం అని డాక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.

# పంచాయతీ విభజనకు 11 వార్డు సభ్యులు స్పష్టంగా వ్యతిరేకం..

**మర్రిపాడు అక్టోబర్ 10(ప్రజా జ్యోతి న్యూస్)** మర్రిపాడు మండలంలోని చిన్నమాచునూరు పంచాయతీ విభజన అంశంపై గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పంచాయతీ సమావేశంలో గ్రామస్తులు,వార్డు సభ్యులు ఒకే సారిగా ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీని మూడు భాగాలుగా విభజించాలని కొందరు పెద్దలు చేసిన ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, విలీనం ముద్దు... విడిపోవడం వద్దు అంటూ గ్రామస్తులు ఏకతా సంకేతం ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కటకం నరసింహులు, ఎంపీటీసీ టమటం బాలగురవమ్మ, కో ఆప్షన్ సభ్యుడు షేక్ హసన్ సాహెబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామంలోని 12మంది వార్డు సభ్యులలో 11మంది సభ్యులు పంచాయతీ విభజనకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని స్పష్టంగా తెలిపారు. కేవలం 4వ వార్డు సభ్యుడు మాత్రమే విడిపోవాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. విలీనాన్ని సమర్థిస్తూ, సర్పంచ్ కటకం నరసింహులు, టిడిపి సీనియర్ నాయకులు పావులూరి వెంకట్రామయ్య మాట్లాడుతూ గ్రామంలో శాంతి, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే పంచాయతీ ఏకత్వమే అవసరమని ప్రజలంతా అభిప్రాయ పడ్డారు. గ్రామాభివృద్ధి, సౌకర్యాల విస్తరణ, ప్రజా సేవల



సమర్థత కోసం ఒకటిగానే కొనసాగడం మంచిదని తెలిపారు.

# జిల్లాలోని అన్ని హొటళ్ళు మరియు రెస్టారెంట్లలో పరిశుభ్రత మరియు పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ

**జిల్లా ఆహార భద్రతా శాఖ అధికారి షమీం భాష**

**రాయచోటి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** గౌరవ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని అన్ని హొటళ్ళు మరియు రెస్టారెంట్లలో జిల్లా ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత మరియు పారిశుధ్యం పై శనివారం (11 అక్టోబర్) నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఆహార భద్రత అధికారి షమీం భాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హొటళ్ళు మరియు రెస్టారెంట్ల మేనేజ్మెంట్ వారు ఆహార భద్రతకు సంబంధించిన నిబంధనలు పాటించడాన్ని ధ్రువీకరణ చేసుకునేందుకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. యాజమాన్యం వారు వారి హొటళ్ళు మరియు రెస్టారెంట్లలో పరిశుభ్రత పాటించినప్పుడే ప్రజల ఆరోగ్యం బాగుంటుందన్నారు కాబట్టి అన్ని హొటళ్ళు మరియు రెస్టారెంట్ల యాజమాన్యాల వారు పరిశుభ్రత మరియు పారిశుధ్యం పై ఎక్కువగా దృష్టి సారించి నిబంధనల మేరకు వాటిని నడపాలని ఆదేశించారు.

## ఈతేరు గ్రామాన్ని సందర్శించిన గుంటూరు జిల్లా పరిషత్ సిఇవో జ్యోతి బసు



**బాపట్ల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గుంటూరు జిల్లా పరిషత్ సిఇవో జ్యోతి బసు శుక్రవారం బాపట్ల మండలం ఈతేరు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి, పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.గ్రామంలో అమలు చేస్తున్న ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణ విధానాలను తెలుసుకున్న సిఇవో, పచ్చదనం మరియు పరిశుభ్రత లక్ష్యంగా గ్రామాలను తీర్చిదిద్దుతున్న క్లాప్ మిత్రాల పాత్రను అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా పరిశుభ్రత కోసం పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో, వాటిని సద్వినియోగం చేసేందుకు ఉద్యోగులు క్రియాశీలకంగా, అంకిత భావంతో పనిచేయాలని జ్యోతి బసు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపిడిఓ బి.బాబురావు, ఈతేరు సర్పంచ్ దమ్ము మార్తమ్మ, పంచాయతీ కార్యదర్శి షణ్ముఖ రావు ఇతర స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## నిరసన వ్యక్తం చేస్తున్న పిఆర్టియు సంఘం నాయకులు.........

**ఉపాధ్యాయుడు పై దాడి హేయకరం.....**



**చాగలమర్రి , అక్టోబర్ 10(ప్రజా జ్యోతి న్యూస్ )** గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు ఉత్తమ ఉపాధ్యాయుడు అయిన బసవరాజుపై దాడి చేయడం హేయమైన చర్య అని పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ బి.రవీంద్రారెడ్డి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి , ఆంజనేయరెడ్డి తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో అంకిత భావము కలిగిన ఒక మంచి ఉపాధ్యాయుడుగా అక్కడివారు పేర్కొంటున్నారు. అటువంటి ఉపాధ్యాయులపై దాడి చేయడం పట్ల పిఆర్టియు చాగలమర్రి మండల శాఖ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఉన్నది. దాడి చేసిన వ్యక్తిపై పోలీస్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలో ఉపాధ్యాయుడికి రక్షణ కల్పించాలని విద్యా వ్యవస్థలో మితిమీరిన జోక్యం లేకుండా చూడాలని కోరుతున్నామన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**గుంతకల్లు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపా ల్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు అన్నారు.ఈనెల నాలుగు నుంచి ఏడో తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెలగావి పట్టణం లోని రాణి చెన్నమ్మ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పోటీల్లో తమ కళాశాల బీకాం కంప్యూటర్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థి యు వంశీ శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం తరఫున పాల్గొని ప్రతిభ కనబరచారన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో వంశీని అభినందించి ప్రిన్సిపాల్ మాట్లాడారు.చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రమశిక్షణతో క్రీడలు సాధన చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ప్రతిభగల క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కబడ్డీ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిని కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. సురేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్ మహబూబ్ బాషా, కళాశాల అధ్యాపకులు టి వెంకటరమణ,బసెట్టి క్రిష్ణయ్య బి.వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిగా నేడు 15 ఏళ్ళ మైలురాయిని చేరుకున్న నారా చంద్రబాబు నాయుడు

**హృదయపూర్వక అభినందనలు తెలిపిన**

**ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 10** 1995 సెప్టెంబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తొలిసారి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు రెండు పర్యాయాలుగా 8 ఏళ్ల 255 రోజులు సీఎంగా పనిచేసారు. మూడోసారి 2014లో నవ్యాంధ్ర సీఎంగా 1816 రోజులు... తిరిగి ఇప్పుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా గత 485 రోజులుగా పనిచేస్తున్నారు. మొత్తం మీద సీఎంగా నేటితో సరిగ్గా 15 ఏళ్ళ మైలురాయిని దాటుతున్నారు. నిత్య కృషీవలుడు, అలుపెరగని పోరాటయోధుడు, ప్రజల మనిషి, అభివృద్ధి ప్రదాత, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి, సంపద సృష్టికర్త, తెలుగుప్రజల నమ్మకం, జనం మెచ్చిన నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 10** స్థానిక గాంధీ రోడ్డులోని రోటరీ కంటి ఆసుపత్రి ఆవరణంలో 12వ తారీఖు అనగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి 1 గంట వరకు రోటరీ క్లబ్ మిడ్ టౌన్ రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి శ్రీశ్రీ హెూలీ స్టిక్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు రోటరీ ట్రస్ట్ కార్యదర్శి ఎం వి ఎన్ ప్రభు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి టౌన్ రోటరీ క్లబ్ సెక్రటరీ బివి రాజు హెూలిస్టిక్ హాస్పిటల్స్ జనరల్ మేనేజర్ నరసింహారావు సీనియర్ రొటేరియన్ బేపారి జాకీర్ అహ్మద్ లు తెలియజేశారు ఉచిత మెగా వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీపీ షుగర్ థైరాయిడ్ గుండె సంబంధిత వ్యాధులు ఎముకలు మరియు కీళ్లకు సంబంధించిన వ్యాధులు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విరివిగా పాల్గొని పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి షేక్ బాబా పూర్వ అధ్యక్షులు ఎం సూర్యనారాయణ రెడ్డి మహమ్మద్ అయూబ్ ఖాన్ హెూలిస్టిక్ హాస్పిటల్స్ పిఆర్వో ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిఎస్టి 2.0 బైక్ ర్యాలీ



**గుంతకల్లు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):**స్థానిక ఎస్కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపతి) లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కళాశాల విద్యా డైరెక్టర్ వారి ఆదేశాల ప్రకారం జీఎస్టీ 2.0 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' అనే అంశము పై కళాశాలలోని వాణిజ్య విభాగం, ఎన్ఎస్ ఎస్,ఎన్ సి సి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం బైక్ ర్యాలీ నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమన్నీ వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఆయన ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ ఈ బైక్ ర్యాలీ ద్వారా కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ప్రభుత్వం జీఎస్టీ పన్నురేట్లను తగ్గించి ప్రజలకు చేసిన మేలును,నిత్యవసర సరుకుల పై తగ్గించిన ధరల లాభాలను ప్రజలకు వివరిస్తూ, ఈ ర్యాలీ కళాశాల నుండి బయలుదేరి 60 అడుగుల రోడ్డు మీదుగా శ్రీ పొట్టి శ్రీరాము లు సర్కిల్ వరకు సాగుతుం దని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని డా.యు. రాఘవేంద్ర ప్రసాద్,వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు మరియు డా. ఆర్. నాగరాజు,ఆంగ్ల అధ్యాపకులు ముందుండి నడపడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్లే కార్డ్స్ ను ప్రదర్శిస్తూ,నినాదాలు చేసుకుంటూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.బి బాలకృష్ణ, ఎన్ నారాయణ,ఎన్ఏ అల్తాఫ్,కే. రాజశేఖర్, బి శివప్రసాద్,డా.మరి స్వామి మరియు బోధనేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వైయస్ఆర్సీపీ కార్యకర్త మహేష్ కి నివాళులర్పించిన యువనేత ప్రణయ్ రెడ్డి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** నిన్నటి రోజున ఉరవకొండ నియోజకవర్గం లత్తవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సానుభూతిపరుడు మహేష్ అనుమానాస్పద స్థితిలో నిన్నటి రోజు రాత్రి మృతి చెందాడు ఈ విషయం తీసుకున్న ఉరవకొండ యువనేత ప్రణయ్ రెడ్డి లత్తవరం గ్రామానికి చేరుకుని మహేష్ కుటుంబ సభ్యులను కలసి వారి కుటుంబాన్ని ఓదార్చారు. కచ్చితంగా దీనిపై పోలీసులు ఎంక్వయిరీ చేసి వారి కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున కూడా వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఒకవేళ ఇది హత్యగా నిరూపించబడితే రాబోయే రోజుల్లో వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు చట్టపరంగా ముందుకు వెళతాం అని ఆయన తెలియజేశారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిభిరానికి విశేష స్పందన

**– ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ**

**– 50 మందిని ఆపరేషన్ కొరకు తరలింపు**







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి ఉచితంగా కంటి పరీక్షలు చేయించు కున్నారు. ఈ శిబిరంలో 110 మంది కారు పరీక్షలు చేయించుకోగా 50 మందిని ఆపరేషన్ కు రిఫర్ చేశారు. ఆపరేషన్ చేయించుకునే వారిని ఉచితంగా బస్సులో ఆసుపత్రికి తీసుకె ళ్లనున్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలిక్ జానీ జాక్సన్ ,ప్రభుత్వ ఆప్తమాలిక్ బి రామ చంద్ర రావు , క్యాంపు సీనియర్ మేనేజర్ ఎన్ అప్పల రాజు,నర్స్ అనిత ,సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ , సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వార్డు కమిటీల ఏర్పాటు




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 10** ఈరోజు ప్రొద్దుటూరు నియోజకవర్గం పురపాలక సంఘం ఒకటో వార్డు నందు పార్టీ కమిటీల ఏర్పాటు సన్నాహక సమావేశంలో పాల్గొన్న ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి. అనుబంధ విభాగాల పార్టీ కమిటీలలో ఉండే సభ్యులకు మన ప్రియతమ మాజి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా లభించే ప్రయోజనాలను క్లుప్తంగా ఒకటో వార్డు సభ్యులకు వివరించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు పందిటి సరోజమ్మ, గరిశపాటి లక్ష్మీదేవి, కంకర సుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పిట్ట బాలాజీ, గుర్రం లావణ్య, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్, మాజీ బొల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డిమరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డు నందు జరుగుతున్న పనులను సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 10** నియోజకవర్గ పరిధిలోని హౌసింగ్ బోర్డు నందు నందు మురుగు నీరు పోవడం లేదని స్థానిక ప్రజలు తెలియజేయడంతో నేడు సదరు ప్రదేశం నందు మురుగు కాలువలలో వ్యర్థాలను తొలగించుటకు జేసిబితొ జరుగుతున్న పనులను సంబంధిత అధికారులతో కలసి పర్య వేక్షించిన మాజీ ఎమ్మెల్సీ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు ఈశ్వరరెడ్డి,సునీల్ రెడ్డి,గంగా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు సామాజిక తనిఖీ ప్రజా వేదిక



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 10** ప్రొద్దుటూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు సామాజిక తనిఖీ ప్రజా వేదిక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.ఈ కార్యక్రమంలో కడప జిల్లా డ్వామా పీడీ ఆదిశేషా రెడ్డి,కడప జిల్లా డ్వామా విజిలెన్స్ అధికారి జుబేదా , ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ భరత్ రెడ్డి,పంచాయతీ రాజ్ ఏఈ గణేష్, ఇతర అధికారులు,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 10** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల పోస్టర్ను ఆవిష్కరించిన ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, పిట్ట బాలాజీ, గరిశపాటి లక్ష్మీదేవి, గుర్రం లావణ్య, , మరియు అంగన్వాడి అధ్యక్షురాలు గజ్జల కళావతి మరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు, నాయకురాళ్లు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 10** స్థానిక టి.బీ. రోడ్డులోని జార్జి కారొనేషన్ క్లబ్ నందు వాణిజ్య పన్నుల శాఖ ప్రొద్దుటూరు,కడప డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సూపర్ జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ గృహెూపకరణాలు మరియు వినియోగదారుల ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగ్జిబిషన్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన పలురకాల ఎలక్ట్రానిక్ వస్తువులను సందర్శించి జిఎస్టి తగ్గుదలను అధికారులను మరియు వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో జిఎస్టి అసిస్టెంట్ కమీషనర్లు జ్ఞానేంద్ర రెడ్డి,రాజా నరసింహారెడ్డి,మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి,మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు చక్రా నాయక్,హనుమంత్,మెప్మా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# బాపట్ల పట్టణానికి కొత్త రూపు ప్రజల మన్ననలు పొందిన కమిషనర్ జి. రఘునాథరెడ్డి










**పదవిలో ఏడాది పూర్తి శ్రమ, కర్తవ్యనిష్ఠ, సేవా ధోరణికి ప్రతీకగా నిలిచిన మున్సిపల్ కమిషనర్**

**బాపట్ల అక్టోబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ ప్రతి రంగంలోనూ తన ముద్ర వేసిన బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి అక్టోబర్ 9 వ తారీకు నాడు పదవిలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నారు. ఈ ఒక ఏడాదిలో బాపట్ల పట్టణం రూపు మార్చేంత స్థాయిలో పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాల్లో విశేష స్థానం సంపాదించారు.ప్రతిరోజు ఉదయం 5 గంటలకే పట్టణంలోని వివిధ వార్డులను స్వయంగా సందర్శించడం ఆయన నిత్యకృత్యంగా మారింది. పట్టణంలో ఎక్కడైనా డ్రైనేజీ సమస్యలు, మంచినీటి పైపులైన్ లీకేజీలు, చెత్త గుట్టలు, ప్లాస్టిక్ వినియోగం వంటి సమస్యలు ఉన్నాయా అని తనిఖీ చేసి, వెంటనే పరిష్కార చర్యలు తీసుకునే విధానం ద్వారా మున్సిపల్ పరిపాలనలో శ్రద్ధ, క్రమశిక్షణ, వేగం తీసుకువచ్చారు.రహదారుల శుభ్రత నుండి నిత్య చెత్త సేకరణ వరకు ప్రతిదానిపై పర్యవేక్షణ కొనసాగిస్తూ, శుభ్రమైన బాపట్ల, ఆరోగ్యమైన బాపట్ల అనే నినాదాన్ని ప్రజా ఉద్యమంగా మార్చగలిగారు. పట్టణ ప్రజల్లో పర్యావరణ స్నేహపూర్వక జీవన విధానాన్ని ప్రోత్సహిస్తూ ప్లాస్టిక్ నిషేధానికి కఠిన చర్యలు, వ్యర్థాల వర్గీకరణ, తడి-పొడి చెత్త వేరు సేకరణ వంటి కార్యక్రమాలు అమలు చేశారు.అదే సమయంలో, మున్సిపల్ సిబ్బందితో సమన్వయం, ప్రతి విభాగం పనితీరుపై నిరంతర సమీక్ష, ప్రోత్సాహం, మరియు జవాబుదారీతనం కల్పిస్తూ సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. పట్టణ ప్రజల ఫిర్యాదులకు తక్షణ స్పందన చూపుతూ, మున్సిపాలిటీ ప్రజలకు దగ్గరైన సంస్థగా నిలిపారు.ప్రజలతో నేరుగా కలిసిపోతూ, వార్డుల సందర్శనల్లో సమస్యలు విని వెంటనే పరిష్కారం చూపడమే ఆయన ప్రత్యేకతగా మారింది. రోడ్లు, కాల్వలు, పార్కులు, వీధి లైట్లు, తాగునీటి సరఫరా వంటి పౌరసౌకర్యాల మెరుగుదలలో బాపట్లకు విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారు.పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన హరిత బాపట్ల కార్యక్రమం, మున్సిపల్ పాఠశాలల్లో పర్యావరణ అవగాహన కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షణలో బాపట్లకు వచ్చిన ప్రోత్సాహక ర్యాంకులు అన్నీ ఆయన కృషి ఫలితాలే. ఈ ఏడాది కాలంలో తన కర్తవ్యాన్ని సేవామార్గంగా భావించి, నిష్కళంక పరిపాలనతో ప్రజల మన్ననలు పొందిన జి. రఘునాథరెడ్డి మున్సిపల్ పరిపాలనకు ఆదర్శంగా బెస్ట్ కమిషనర్ గా ప్రోత్సాహక పత్రం అందుకోవటమే కాకుండా మున్సిపల్ కార్యాలయనికి అవార్డు వచ్చేలా కృషి చేశారు. ఆయన కృషి ఫలితంగా బాపట్ల పట్టణం ఇప్పుడు పరిశుభ్రమైన, సక్రమమైన, అభివృద్ధి దిశగా పయనించే పట్టణంగా మారింది.పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అందరూ ఆయనకు అభినందనలు తెలియజేస్తూ,బాపట్లకు బంగారు యుగం తెచ్చిన కమిషనర్ గా కొనియాడుతున్నారు.

# సేవా పథంలో ముందుకు సాగుతున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్..

**ఎమ్మెల్యే కాకర్ల ఆధ్వర్యం లో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నవ వధువుకు రూ.10 వేలు పెళ్ళికానుక అందజేత..!**

**ఉదయగిరి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్** ఉదయగిరి మండలం దాసరిపల్లి పంచాయతీ పరిధిలోని యర్రబల్లికుంట గ్రామానికి చెందిన కేతిబోయిన శ్రీనివాసులు శ్రీమతి దొరసానమ్మ దంపతుల కుమార్తె సౌమ్య వివాహ మహోత్సవం ఆనందభరితం గా జరిగింది. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు తమ "కాకర్ల చారిటబుల్ ట్రస్ట్" ద్వారా పెళ్లికానుకగా రూ.10వేల రూపాయలను ట్రస్ట్ ప్రతినిధులు మరియు స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేసి ఎమ్మెల్యే గారు తన హృదయపూర్వక ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ నిరంతరంగా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మరో మారు స్పష్టం చేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో విద్య, ఆరోగ్యం, వివాహము వంటి పలు రంగాలలో సహాయం చేస్తూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవకు ఆదర్శంగా నిలుస్తోందని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సురేష్ గారి సేవా తపనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జల్సా యాదవ్, హరీష్ యాదవ్ స్థానిక టిడిపి నాయకులు పొంగూరు నరేందర్ రెడ్డి, గాడి ప్రభాకర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



# దీపావళి తరుణంలో నియమ నిబంధనలు,జాగ్రత్తలు తప్పక పాటించాలి...

**..దిశా నిర్దేశం చేసిన సీతారామపురం ఎస్సై జి. శివ క్రిష్ణారెడ్డి..**

**సీతారామపురం అక్టోబర్ 10(ప్రజా జ్యోతి న్యూస్)** దీపావళి పర్వదినమును పురస్కరించుకొని బాణసంచా అనుమతులు కేంద్రాలు, షాపుల నిర్వాహకులు తప్పనిసరిగా తీసుకోవాలని జాగ్రతలు సీతారామపురం ఎస్సై జి.శివక్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రజల భద్రత, శ్రేయస్సులో భాగంగా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనల కు విరుద్ధంగా టపాసులు తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయించినా వారిపై చట్ట ప్రకారం ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.కొంతమంది అక్రమంగా లాభాలను ఆశించి సుదూర ప్రాంతాల నుండి బాణసంచాను,వాటి తయారీ ముడి పదార్థాలను కొనుగోలు చేసి నివాస ప్రాంతాలలో నిల్వ చేయడం, మరికొంతమంది నివాస గృహాలనే బాణసంచా తయారీ కేంద్రాలుగా నిర్వహిస్తున్నట్లయితే అలాంటి వాటిని నేరంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని తెలుపుతూ బాణాసంచా విక్రయ నియమ నిబంధనలు గురించి మార్గ దర్శకాలు చేశారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా జనావాసాల మధ్యలో గోడాన్స్ ఏర్పాటు చేసి ప్రజా భద్రతను, ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టప్రకారం శిక్షార్హులు అని పేర్కొన్నారు. బాణాసంచా విక్రయ లైసెన్స్ కలిగిన దుకాణదారులు మాత్రమే అమ్మకాలు చేయాలన్నారు. మిగిలిన ఎవరు విక్రయించినా చట్ట వ్యతిరేకమే అని తేల్చి చెప్పారు. లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా నియమ నిబంధనలు పక్కాగా పాటిస్తూ నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను బాణసంచా విక్రయ పనుల్లో ఉంచుకోరాదన్నారు. లైసెన్స్ ఉన్న విక్రయిదారులు లైసెన్స్ లేని వారికి విక్రయించిన తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించిన దానికి లైసెన్స్ దారులదే పూర్తి బాధ్యత అన్నారు. జనావాసాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు దూరంగా విక్రయాలు నిర్వహించాలన్నారు. గతంలో ఇతర ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు శాఖ నియమ నిబంధనలను ఏమాత్రం ఉల్లంఘించినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాల సందర్భాలలో తక్షణ ఫైర్ డిపార్ట్మెంట్,పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలకు అక్రమ నిల్వ, విక్రయ నిబంధనలు పాటించకపోవడం వంటి వాటికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.




## మైదుకూరులో అంతర్ జిల్లా ట్రాన్స్ఫార్మర్ కాపర్ దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 10** రైతుల పొలాల్లో ట్రాన్స్ఫార్మర్లను పగులగొట్టి కాపర్ వైర్ ను దొంగతనం చేస్తున్న 6 మంది దొంగల గ్యాంగ్ అరెస్ట్. వారి వద్ద నుండి మూడు ద్విచక్ర వాహనాలు ,బొలెరో వాహనం ,2 లక్షల రూపాయల విలువచేసే 150 కిలోల కాపర్ వైరు స్వాధీనం. ముద్దాయిలు నెల్లూరు జిల్లా వాసులుగా గుర్తింపు వీరిపై నెల్లూరు ,కడప జిల్లాలో 19 కేసులు నమోదు..దొంగలు నలభై ట్రాన్స్ఫార్మర్ లను పగుల కొట్టి దొంగిలించినట్లు తెలిపిన మైదుకూరు డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్. దొంగలను పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన మైదుకూరు అర్బన్ సీఐ రమణారెడ్డి, ఎస్ ఐ చిరంజీవి బ్రహ్మంగారి మఠం ఎస్ ఐ శివప్రసాద్ సుబ్బారావు సిబ్బంది ని అభినందించిన డిఎస్పీ.

## కడప జిల్లా దువ్వూరు మండలంలో ఆర్ఎంపి ల వైఖరిపై స్థానికంగా పలు విమర్శలు

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 10** అనధికార వైద్య సేవలు:దువ్వూరు మండలంలోని పలు గ్రామాల్లో వైద్య విద్యా అర్హతలు లేకుండానే కొందరు వ్యక్తులు ఆర్.ఎం.పి పేరుతో క్లినిక్‌లు నడుపుతున్నారు. వీరిలో చాలామంది ప్రాథమిక వైద్య శిక్షణ కూడా పొందలేదని స్థానికులు చెబుతున్నారు. అమానుష వైఖరి:జ్వరాలు, గాయాలు, కుట్టు, ఇంజక్షన్ వంటి చిన్న చికిత్సలకే కాకుండా సీరియస్ కేసులకూ వీరు పెద్ద ఆసుపత్రికి పంపకుండా స్వయంగా మందులు ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీని వల్ల అనేక మంది రోగుల ఆరోగ్య పరిస్థితి విషమమవుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం కారణం:ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు సమయానికి అందుబాటులో లేకపోవడం, మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ప్రజలు ఈ ఆర్ఎంపి లను ఆశ్రయిస్తున్నారు. ప్రజల అవగాహన లోపం: గ్రామీణ ప్రాంత ప్రజలకు నిజమైన వైద్యుడిని, అనధికార వైద్యుడిని గుర్తించే అవగాహన లేకపోవడం వల్ల వీరు సులభంగా నమ్మించేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం: ఆరోగ్య శాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా ఉండడం వల్ల ఈ అనధికార క్లినిక్‌లు స్వేచ్ఛగా నడుస్తున్నాయి. కొంతమంది ఆర్ఎంపి లు మందుల దుకాణాలతో కలసి చట్ట విరుద్ధంగా ఇంజక్షన్‌లు, యాంటీబయోటిక్స్ వాడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రజల డిమాండ్:దువ్వూరు మండల ప్రజలు ఆరోగ్యశాఖ తక్షణమే చర్యలు తీసుకుని ఆర్.ఎం.పి ల లైసెన్స్, అర్హతలు పరిశీలించాలి, అక్రమ క్లినిక్‌లను మూసివేయాలి ,గ్రామాల్లో శాశ్వత వైద్య సేవలు అందించాలి అని కోరుతున్నారు.

## కేజీహెచ్ హాస్పిటల్ కు వెళ్లి పిల్లలను పరామర్శించిన..

**ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 10** పార్వతిపురం జిల్లా కురుపాం నియోజవర్గం కురూపాం ఆశ్రమ పాఠశాల లో పిల్లలకు ఫుడ్ పాయిజన్ అవడంతో పిల్లలను విశాఖపట్నం కేజీహెచ్ హాస్పిటల్ లో వైద్యం అందిస్తున్నారు. కేజీహెచ్ హాస్పిటల్ కు వెళ్లి పిల్లలను పరామర్శించి వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని మెరుగైన వైద్యం అందిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం. శ్రీనివాసులు, ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఘనంగా విజయ గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు



**- ప్రత్యేక అభిషేక సేవలో పాల్గొన్న బిజెపి గ్రామ అధ్యక్షులు ఇంద్రారెడ్డి**

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ పరిధిలోని ఫ్లై ఓవర్ సమీపంలోని నేతాజీ నగర్ వెలసి ఉన్న విజయ గణపతి ఆలయంలో స్వామి వారికి శుక్రవారం సంకటహర చతుర్థి పూజలు ఘనంగా జరిగాయి. ఇందులో బాగంగా అర్చకస్వామి పాలు,పెరుగు, పసుపు కుంకుమ, చందనం,పంచామృతాభిషేకం చేశారు. అనంతరం స్వామి వారికి అలంకారం చేసి దీప, ధూప నైవేద్యాలు సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పుష్ప మునిరామ్ రెడ్డి ఆహ్వానం మేరకు తిరుచానూరు బిజెపి గ్రామ అధ్యక్షుడు ఇంద్రారెడ్డి వారి అనుచరులతో కలిసి అభిషేక సేవలో పాల్గొన్నారు.వారికి అర్చకులు ప్రత్యేక అర్చన చేసి, విజయ గణపతి స్వామి వారి అనుగ్రహంతో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని, ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని ఆశీర్వదించి,ప్రసాదాలు అందజేశారు.అంతరం బిజెపి గ్రామ అధ్యక్షులు ఇంద్రారెడ్డి మాట్లాడుతూ విజయ గణపతి ఆలయం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి ఆర్థిక సాయం అందించిన మన ఫౌండేషన్ అధినేత....



**మన్నేటి వెంకటరెడ్డి..**

**ఉదయగిరి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పక్షపాతి అయినటువంటి మన్నేటి వెంకటరెడ్డి గారు ఉదయగిరి మండలం కొండాయపాలెం గ్రామపంచాయతీ వీరారెడ్డిపల్లి గ్రామం లోని స్వర్ణ నాగరాజు తల్లి గారు ఐన స్వర్ణ లక్ష్మీదేవి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి బాధపడడం తో ఆమెను పరామర్శించి 20000 ఆర్థికంగా ఆదుకొని మెరుగైన వైద్యం చేయించి త్వరగా కోలుకొనేవిదంగా చూడాలని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ఫౌండేషన్ కమిటీ సభ్యులురంతు జాని,మట్ల రామయ్య లక్ష్మయ్య, గానుగపంట నారాయణ రెడ్డి,జానకిరామ్ మద్దినేని,వెంగళరావు,వెంకటేష్, గురుప్రసాద్, శ్రీహరి బొగ్గవరపు , అశోక్,నాగేంద్ర రెడ్డి,వెంకటకృష్ణారెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొనటం జరిగింది.

# ముఖ్యమంత్రి రుణం తీర్చుకున్న ఆటోవాలాలు..





**ఆటో డ్రైవర్లకు 15000 ఆర్థిక సాయం పై హర్షం వ్యక్తం చేసిన ఆటో డ్రైవర్లు...**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు పాలాభిషేకం..**

**పెద్దిరెడ్డి పల్లెలో ఆటో డ్రైవర్లు వాహన మిత్ర కేక్ కటింగ్ చేసిన డ్రైవర్లు..**

**వరికుంటపాడు అక్టోబర్ 10(ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట మేరకు ఆటో డ్రైవర్ల కు వాహన మిత్ర పథకం ద్వారా ఏడాదికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పిన మాట ప్రకారం 15 వేల రూపాయలు ఆటో డ్రైవర్ల ఖాతాలో నగదు జమ చేయడం ఎంతో ఆనందంగా ఉందని టిడిపి యూనిట్ ఇంచార్జి నాదెండ్ల రాజా అన్నారు. వరికుంటపాడు మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో ఆటో డ్రైవర్లు స్థానిక నాయకులు కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు యువ నేత నారా లోకేష్ బాబుకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు పాలాభిషేకం నిర్వహించి వాహన మిత్ర కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆటో డ్రైవర్లు ఉత్సాహంగా బాణాసంచా పేలుస్తూ డీజే సౌండ్ల మధ్య కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని ఇచ్చిన మాట ప్రకారం వాహన మిత్ర ద్వారా 15000 ఆర్థిక సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తు న్నానన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నియోజకవర్గం ప్రజల కోసం ఎంతో పాటుపడుతున్నారని అటువంటి శాసనసభ్యులు నియోజకవర్గానికి దొరకడం మరియు వరికుంటపాడు మండల వాసి కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో. దగ్గుబాటి రవి. ధనికుల నరసింహులు. దగ్గుబాటి మోహన్రావు. అడుసుమల్లి రమేష్ బాబు. అడుసు మల్లి పిచ్చయ్య. వెంకటనారాయణ. రత్తయ్య. రాజేంద్ర. వెంకటరామయ్య. అరవ రమణయ్య మరియు టిడిపి జనసేన కార్యకర్తలు.

# వెదురు సేకరణ పై కూలీలతో మాట్లాడుతున్న కాంట్రాక్టర్ రమేష్



**రుద్రవరం అక్టోబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** మండల కేంద్రంలోని అటవీ క్షేత్ర అధికారి కార్యాలయం వెదుర్ల డిపో ఎదురుగా మరియు అటవీ సమీపాన గల గిరిజనుల వాడ హరినగరంలో శుక్రవారం వెదురు సేకరణ కూలీలతో సమావేశం నిర్వహించినట్లు కాంట్రాక్టర్ పోలా రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుండి ప్రభుత్వ నిబంధనలతో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వెదురు సేకరణ చేయాలని వెదురు సేకరణ కాంట్రాక్టర్లకు పిలుపు ఇచ్చేవారన్నారు. కానీ గత మూడు సంవత్సరాల నుండి వెదురు సేకరణ నిలిపివేశారన్నారు. దీంతో మండలంలోని 20 గ్రామాల ప్రజలు దాదాపు 2000వేల మంది కూలీలు పనులు లేక కూలి పనికి వెళ్లాలంటే అన్ని పనులకు ఈ టెక్నాలజీ యుగంలో యంత్రాలు పనులు చేస్తున్నాయని చేయడానికి పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలో చిల్లమానుపెంట, గొర్రె గుంత, మామిడి మాను చెలిమె, అహోబిలం అనుపేరు గల వెదురు కూపులు వందల హెక్టార్లలో వ్యాపించి ఉన్నాయన్నారు. ఈ వెదురు సేకరణకు ప్రతి ఏటా టెండర్లు పెట్టి టెండర్ పాడుకున్నా వారికి అటవీశాఖ ఆధ్వర్యంలో సంబంధిత కాంట్రాక్టర్లకు అప్పచెప్పి సేకరించిన వెదురులను అటవీ శాఖ కార్యాలయం డిపోలో లాట్లుగా పేర్చి వేలం వేసేవారని వేలం ద్వారా వచ్చిన పైకమును చలానా రూపంలో సంవత్సరానికి ప్రభుత్వ ఖజానాకు 3కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు పంపేవారమని. ఇప్పుడు వన్యప్రాణి చట్టం ద్వారా కారిడార్ చేసి వెదుర్ల సేకరణ నిలిపివేసి అన్యాయం చేశారని ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని వాపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఇప్పటికైనా స్పందించి ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం అటవీ రేంజి లో తిరిగి వెదురు సేకరణ పునరుద్దించాలని వేల కుటుంబాల ఆర్తనాధాలను దృష్టిలో పెట్టుకొని తమ కుటుంబాలలో వెలుగు నింపాలని కోరుకుంటున్నామని వెదుర్ల కాంట్రాక్టర్ పోలా రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెదురు సేకరణ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నందగోకులం లైఫ్‌స్కూల్, సేవ్ ద బుల్, బయో ఎనర్జీ ఇథనాల్ ప్రాజెక్టులను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**వినూత్న ప్రాజెక్టులు చేపట్టిన శశిధర్ ఫౌండేషన్‌ను అభినందించిన ముఖ్యమంత్రి**





**వెంకటాచలం, అక్టోబర్ 10 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నందగోకులం లైఫ్‌స్కూల్, నంది పవర్ బుల్ ప్రాజెక్టు, బయో ఎనర్జీ ఇథనాల్ ప్రాజెక్టులను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. శుక్రవారం వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామానికి విచ్చేసిన సీఎం ఈ ప్రాజెక్టులను స్వయంగా పరిశీలించి ప్రారంభించారు. వినూత్నమైన ఆలోచనలతో పి4 స్ఫూర్తితో ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం పట్ల చింతా శశిధర్ ఫౌండేషన్ ఛైర్మన్ శశిధర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. నందగోకులం లైఫ్ స్కూల్‌ను ప్రారంభించిన సీఎం నందగోకులం లైఫ్ స్కూల్‌ను సీఎం సందర్శించారు. విద్యార్థులతో కలిసి సరస్వతీ దేవి విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నవనీతం బ్లాక్‌ను, నందగోకులం లైఫ్‌స్కూల్‌ను ప్రారంభించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిం చారు. విద్యార్థుల కంప్యూటర్ పరిజ్ఞానం, అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆసక్తి, గణిత, సైన్సు ప్రదర్శనలను స్వయంగా పరిశీలించి అభినందించారు. టీచర్‌గా మారి విద్యార్థుల తెలివితేటలను పరీక్షించారు. మంచి లక్ష్యాలతో టెక్నాలజీని అందుపుచ్చుకుని భావిభారత పౌరులుగా రాణించాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థులకు ఆల్‌దబెస్ట్ చెప్పారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచస్థాయి మౌలికవసతులతో విద్యను అందిస్తున్న ఫౌండేషన్‌ను అభినందించారు. నంది పవర్ ట్రెడ్‌మిల్ మిషనరీ, సేవ్‌ది బుల్ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం ఈదగాలి సమీపంలోని ఎద్దులతో కరెంటు తయారు చేసే నంది పవర్ ట్రెడ్‌మిల్ మిషనరీ, గోశాలను సీఎం ప్రారంభించారు. గోశాలలో కలియతిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. పంచగవ్య ఆయుర్వేద ఉత్పత్తుల తయారీ, పశు బ్రీడ్ ఉత్పత్తి, ట్రెడ్‌మిల్‌పై ఎద్దులతో వ్యాయామం చేయించి కరెంటు ఉత్పత్తి చేయడం పట్ల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇది ఒక గొప్ప ఆలోచనగా సీఎం కొనియాడారు. అంతరించిపోతున్న పశుసంపదను కాపాడుతూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న శశిధర్ ఫౌండేషన్‌ను అభినందించారు. ఈ గోశాలలో సుమారు 400కు పైగా ఎద్లు, ఆవులు, దూడలకు ఆశ్రయం ఇస్తు పశు సంపదను కాపాడుతున్నారు. విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించిన సీఎం ఈదగాలి సమీపంలో 24ఎకరాల్లో నిర్మించిన బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ప్లాంట్‌ను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో 15వేల టన్నులకు పైగా నూకలు కొనుగోలు చేసి ఫీడ్‌స్టాక్‌గా ఉపయోగించి రోజుకు 200 కెఎల్‌పిడి ఎథనాల్‌ను ఉత్పత్తి చేస్తారు. భారతప్రభుత్వ ఎథనాల్ బ్లెండిరగ్ ప్రోగ్రామ్ ద్వారా పెట్రోల్‌లో 20శాతం ఎథనాల్ మిశ్రమాన్ని వినియోగిస్తారు. ఈ ప్లాంట్ వలన ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు రైతులకు మేలు చేకూరుతుంది. పర్యావరణ పరిరక్షణ, ఈ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం స్పష్టం చేశారు.

## ఘనంగా వరల్డ్ లయన్స్ సర్వీస్ డే



**గుంతకల్లు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ గుంతకల్లు హర్మెండ్ ఆధ్వర్యంలో వరల్డ్ లయన్స్ సర్వీస్ డే సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ లోని దాదాపు 50 మంది పెద్దలకు,పిల్లలకు ఉచితంగా వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరిం చిన సుమంగళి టెక్సటైల్స్ ప్రొప్రేటర్ శ్రీనివాసులు కి ధన్యవాదాలు తెలిపారు.వారి సతీమణి దివ్య ని సన్మానించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ అధ్యక్షులు లయన్స్ చక్కా పద్మజ, లయన్ డిస్ట్రిక్ట్ ప్రథమ మహిళ లయన్ ఇల్లూరు అరుణ, లయన్ శ్రీలక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్నారు.డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ యాక్టివిటీస్ లయన్ చక్కా జగన్ మోహన్ లయన్ క్లబ్ చేసే సేవలను గుర్తించారు. పేదవారికి బట్టలు పంపిణీ చేసినందుకు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు చక్క పద్మావతికి ఆమెను సహకరిస్తున్న చక్క జగన్ కి భారత రాజ్యాంగ అవగాహన వేదిక మహిళా విభాగ అధ్యక్షురాలు జింకల సరస్వతి వారిని శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ అవగాహన వేదిక నాయకులు పెద్ద నాగరాజు, ప్రజా జ్యోతి విలేఖరి ఆనందరాజు, ఫోటోగ్రాఫర్ సాయి మరియు అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## నరసాపురంలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఆటల పోటీల కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి విద్యార్థులు



**రుద్రవరం అక్టోబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** మండలస్థాయి ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలు 2025 -26 సంవత్సరం కుగాను నరసాపురం జెడ్పిహెచ్ ఉన్నత పాఠశాల లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారులు వీరరాఘవయ్య ,లక్ష్మీ అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుని రాజ్యలక్ష్మి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంగేపు నాగేశ్వరావు జడ్పీహెచ్ఎస్ రుద్రవరం ప్రధానోపాధ్యాయుల వెంకటరమణ ఆధ్వర్యంలో మండల ఎస్ జి ఎఫ్ కోఆర్డినేటర్ ధర్మరాజు ఏపీ మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు ఎర్రగుడిదిన్నె ఫిజికల్ డైరెక్టర్ దాసు, పరిశీలనలో అండర్ 17 మరియు అండర్ 14 పోటీలు బాల బాలికల విభాగాలుగా కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో నైపుణ్యం కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను డివిజన్ స్థాయి పోటీలకు గాను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 350 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదలపై సిపిఐ నాయకుల హర్షం.




**శిరివెళ్ల అక్టోబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మరియు రుద్రవరం ఆర్ అండ్ బి రోడ్డుకు 1 కోటి 75 లక్షలు నిధుల విడుదల పై సిపిఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సిపిఐ నాయకులు కొమ్ము భాస్కర్, బాల నరసింహుడు మాట్లాడుతూ గతంలో సిపిఐపార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించి పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేసామన్నారు. ఆర్ అండ్ బి అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆళ్లగడ్డ కోర్టులో పిటీషన్ దాఖలు చేసినట్లు వారు తెలిపారు. ఇందుకు జిల్లాకలెక్టర్ స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు.త్వరగా రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడం వల్ల హర్షం వ్యక్తం చేస్తూ నంద్యాల జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . అదే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున నియోజకవర్గ ప్రజల తరఫున ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ కి కృతజ్ఞతలు తెలియజేశారు త్వరగా టెండర్లు పిలిచి వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు.

## వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం



**బాపట్ల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా బాపట్ల ఏరియా హాస్పిటల్‌లో జిల్లా మెంటల్ హెల్త్ టీమ్ మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, బాపట్ల ఆధ్వర్యంలో మానసిక వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నిపుణులు మాట్లాడుతూ పెరుగుతున్న అభద్రతాభావం, ఒంటరితనం, ప్రతి చిన్న సమస్యను ఎక్కువగా ఆలోచించడం, ఆందోళన చెందడం, కుటుంబ సమస్యలు, ఉద్యోగ భారం వంటి అంశాలు మానసిక ఒత్తిడికి దారితీస్తున్నాయని తెలిపారు. దీని ఫలితంగా దిగులు, భయం, కంగారు, గుండె దడ, నిద్రలేమి, చేతులు కాళ్లు వణకడం, కండరాలు పట్టేయడం వంటి మానసిక మరియు శారీరక సమస్యలు అధికమవుతున్నాయని వివరించారు.ఇప్పటి పరిస్థితుల్లో కుటుంబ బంధాలు తగ్గిపోవడం, వలసల కారణంగా ఒంటరితనం పెరగడం మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని వైద్యులు పేర్కొన్నారు.ఈ న్యాయ అవగాహన సదస్సుకు హాస్పిటల్ సూపరింటెండెంట్ కె. సిద్ధార్థ, బి. లీలాకృష్ణ, దగ్గుమల్లి కిరణ్ కుమార్, డాక్టర్ ఐ. సుజాత (ఆర్ఎంఓ, ఏరియా హాస్పిటల్, బాపట్ల), పారా లీగల్ వాలంటీర్లు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక మానసిక వికాసం సాధ్యం



**శిరివెళ్ల అక్టోబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** టిడిపి సీనియర్ నేత, మాజీ జెడ్పిటిసి యామ గురప్ప శిరివెళ్ళ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా ప్రారంభ మయ్యాయి. మండల విద్యాశాఖాధికారి నాగార్జున రెడ్డి సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ సీనియర్ నేత , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప హాజరయ్యారు. మైనారిటీ నాయకుడు బి.సి. ఫిదా హుస్సేన్ , ఎంఈఓ నాగార్జున రెడ్డి లతో కలిసి యామ గురప్ప రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడుతూ వారిలో ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా యామ గురప్ప మాట్లాడుతూ... క్రీడలు విద్యార్థుల జీవితంలో ఎంతో కీలకమైనవి , అవి మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా శారీరక దృఢత్వాన్ని కూడా ఇస్తాయన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే ధైర్యం క్రీడల ద్వారా నే వస్తుంది అని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోనూ ప్రతిభ చాటాలని సూచిస్తూ , క్రమశిక్షణ , జట్టు భావన , సహనశీలత వంటి విలువలు క్రీడల ద్వారానే నేర్చుకోవచ్చన్నారు.కబడ్డీ , చెస్, ఖోఖో వంటి విభాగాలలో పోటీలు ఉత్సాహంగా కొనసాగగా , విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు ఎంఈఓ నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

# ఉదయగిరి వుడ్ కట్లరీ కళానైపుణ్యాన్ని ప్రోత్సహించండి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు సూచించిన సీఎం

**వెంకటాచలం, అక్టోబర్ 10 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** 'చాలా బాగుంది... ఉదయగిరి వుడ్ కట్లరీని ప్రోత్సహించండి..జిల్లాకు మంచి గుర్తింపు వస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు సూచించారు. శుక్రవారం వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో నందగోకులం లైఫ్‌స్కూల్, నంది పవర్‌బుల్ ప్రాజెక్టు, విశ్వసముద్ర బయో ఎనర్జీ ఈథనాల్ ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా, హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి స్వాగతం పలుకుతూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఉదయగిరి ఉడ్ కట్లరీని బహుకరించగా సీఎం చాలా బాగుందని కితాబిచ్చారు. సంప్రదాయ చెక్క పనిని ఆధునిక రూపంలో తీర్చిదిద్దుతూ తయారు చేసే ఈ చెక్క కట్లరీలు స్పూన్లు, ఫోర్కులు, కత్తులు, బౌల్స్, వంట సామాన్లు, డెకరేటివ్ వస్తువులు అందం, నాణ్యతలో ప్రత్యేకమైనవిగా దేశవ్యాప్తంగా మంచి గుర్తింపుపొందాయి. సుమారు 150 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ కళ ఇప్పుడు ఉదయగిరి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది. ప్రతి వస్తువు జాగ్రత్తగా చేతిపనితో, నాణ్యమైన పరికరాలతో రూపొందించబడుతుంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయ కళను నేటి తరం కళాకారులు ఆధునిక డిమాండ్‌కి అనుగుణంగా పునరుద్ధరిస్తూ, వారికి ప్రోత్సాహం అందించాలని సీఎం చంద్రబాబు జిల్లా కలెక్టర్‌కు సూచించారు. జిల్లాలో హస్తకళలను, కళాకారులను ప్రోత్సహించడం వలన




కళాకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడి వారి ఆర్థిక పరిస్థితి మారుతుందని, జిల్లాలో స్వయం ఉపాధికి అవకాశాలు మెరుగుపడి ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం సూచించారు.

# "ప్రైవేటీకరణపై పోరాడుతాం"

**అక్టోబర్ 10 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ "వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం" కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు, మేరిగ మురళీధర్ గారు, మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గారు, నెల్లూరు రూరల్ ఇన్చార్జి ఆనం విజయకుమార్ రెడ్డి గారు, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాకాణి పూజితమ్మ గారు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, ప్రజలతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపట్టింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ, కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో లాంఛనంగా ప్రారంభించాం. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా, చంద్రబాబు పట్టించుకోవడం లేదు. ప్రజల సొమ్మైన ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టే విధంగా చంద్రబాబు ప్రవర్తిస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రానికి తీసుకుని వచ్చిన 17 మెడికల్ కాలేజీలలో 10 మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రైవేట్ పరం చేస్తున్నాడు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం




కావడంతో పాటు, పేదల కోసం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు కాకపోవడం వల్ల పేదలకు వైద్య సేవలు దూరమవుతాయి. చంద్రబాబు నిర్ణయం వల్ల ప్రజా ఆరోగ్యానికి భంగం కలుగుతుంది. రాజ్యాంగబద్ధ స్పీకర్ పదవి నిర్వహిస్తున్న అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం మెడికల్ కళాశాల సంబంధించి అబద్ధాలు మాట్లాడడం దారుణం. జగన్మోహన్ రెడ్డి గారు నర్సీపట్నం మెడికల్ కళాశాల వద్ద కూటమి నేతలు మాట్లాడే అబద్దాలను ప్రజలకు తెలిసేలా చేశారు. కూటమి నేతలు చేస్తున్న తప్పులను ఒప్పుకోకుండా, జగన్మోహన్ రెడ్డి గారి పై నిందలు వేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు తెచ్చిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను చంద్రబాబు ప్రైవేట్ సంస్థలకు అమ్ముకుంటూ, సొమ్ము చేసుకోవడం దుర్మార్గం. ప్రజలకు సంబంధించిన కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్తులను ప్రైవేటు పరం చేయడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది. అక్టోబర్ 10వ తేదీ నుండి నవంబర్ 22వ తేదీ వరకు 42 రోజులపాటు అన్ని గ్రామాలలో, పట్టణాలలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ప్రజల నుండి సంతకాలు సేకరిస్తాం. అక్టోబర్ 28వ తేదీన నియోజకవర్గ స్థాయిలో, నవంబర్ 12వ తేదీన జిల్లా స్థాయిలో ర్యాలీ నిర్వహించి, ప్రజలలో అవగాహన కల్పిస్తాం. ప్రతి నియోజకవర్గంలో ప్రజల నుండి 60 వేల సంతకాల సేకరించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. నవంబర్ 26వ తేదీ సేకరించిన కోటి సంతకాలను జగన్మోహన్ రెడ్డిగారి నాయకత్వంలో గవర్నర్ గారికి వినతి పత్రం రూపంలో అందజేయడం జరుగుతుంది. చంద్రబాబు మెడలు వంచి మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనుకకు తీసుకునే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని కొనసాగిస్తుంది. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిత్యం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంది.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగం యువత భవిష్యత్తుకు ముప్పు"

**అక్టోబర్ 10 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు పట్టణంలోని కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో నేడు 10.10.2025 మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు దాని దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు మొత్తం 220 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. రమేష్ బాబు గారు మరియు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. ప్రభాకర్ రావు గారు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు మాదక ద్రవ్యాల ముప్పు, చట్టపరమైన చర్యలు మరియు వ్యక్తిగత జీవితంపై వాటి ప్రభావం గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా, విద్యార్థుల అవగాహన కోసం మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలను వివరిస్తూ రూపొందించిన మరియు చిన్న వీడియో ప్రదర్శించబడింది. వీటిని చూసిన విద్యార్థులు మత్తు పదార్థాల వల్ల కలిగే భయానక పరిణామాలను సులభంగా అర్థం చేసుకున్నారు. శ్రీ పి. రమేష్ బాబు, ఇన్స్పెక్టర్, మాట్లాడుతూ 'మాదక ద్రవ్యాలు కేవలం వ్యక్తి శారీరక ఆరోగ్యాన్నే కాదు, మానసిక స్థైర్యాన్నీ నాశనం చేస్తాయి. ఒక చిన్న అలవాటు జీవితాన్ని చీకటిలోకి నెడుతుంది. విద్యార్థి దశలో స్నేహితుల ఒత్తిడికి లోనవకుండా, స్వీయ నియంత్రణతో ముందుకు సాగాలి" అని అన్నారు. శ్రీ ఎస్. ప్రభాకర్ రావు, సబ్ ఇన్స్పెక్టర్, మాట్లాడుతూ "మాదక ద్రవ్యాల వాడకం చట్టం ప్రకారం తీవ్ర నేరం. అందుకే యువత నేర మార్గంలోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలి. మత్తు కాదు మనోబలం మన మిత్రుడు కావాలి" అని విద్యార్థులను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ సుధారాణి గారు విద్యార్థులలో శారీరక మరియు మానసిక సమతుల్యత ప్రాముఖ్యతను వివరిస్తూ, "విద్యార్థి దశలో శక్తిని సృజనాత్మక దిశగా మలచుకోవాలి" అని ప్రేరణనిచ్చారు. నిరుపమ డీ-అడిక్షన్ సెంటర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ జి. రవీంద్ర గారు, మత్తు



వ్యసనాల నుంచి బయటపడే మార్గాలు, పునరావాస కేంద్రాల సేవలు, మరియు సమాజం పాత్ర గురించి వివరించారు. అలాగే ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది, మరియు ఈగిల్ విభాగానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ శ్రీ ఫిరోజ్ ఖాన్ పాల్గొని విద్యార్థులలో చట్టపరమైన అవగాహన కల్పించారు. కార్యక్రమం చివరగా విద్యార్థులు " అనే నినాదాన్ని గట్టిగా నినదిస్తూ సమాజానికి మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా పోరాడే ప్రతిజ్ఞ చేశారు.

## : భర్త మరణానంతరం అత్త వేధింపులపై పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** భర్త మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న ఓ మహిళ, తాజాగా అత్త నుండి తీవ్ర వేధింపులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించారు. ఈ వ్యవహారం తిరుపతిలో చర్చనీయాంశమైంది. బాధితురాలు ఎం. షాలిని తెలిపిన వివరాల ప్రకారం, ఆమె భర్త ఎం. పురుషోత్తం నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. భర్తను బతికించుకోవడం కోసం షాలిని అవిశ్రాంతంగా పోరాడారు. ఈ క్రమంలో, మూడు నెలల క్రితం భర్త ఆరోగ్యం విషమించడంతో, ఆమె భార్యగా తన కాలేయంలో కొంత భాగాన్ని అతనికి దానం (ట్రాన్స్‌ప్లాంటేషన్) చేశారు. అయినప్పటికీ, చికిత్స ఫలించక పురుషోత్తం గారు 19.08.2025న మరణించారు. భర్త మరణించినప్పటి నుండి అత్త ఎం. మదనమ్మ, ఆడబిడ్డ దమయంతి తనను తీవ్రంగా వేధిస్తున్నారని షాలిని ఆవేదన వ్యక్తం చేశారు. వేధింపులు తాళలేక ఒకానొక దశలో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనతో ఇంటి నుంచి వెళ్లిపోయానని, అయితే ఇద్దరు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెనక్కి వచ్చినట్లు తెలిపారు. తనకు, తన పిల్లలకు అత్త,ఆడ బిడ్డ నుండి ప్రాణహాని ఉందని షాలిని ఆరోపించారు. "నాకు వారి




ఆస్తులు లేదా అంతస్తులు అవసరం లేదు. దయచేసి నన్ను, నా పిల్లలను ప్రశాంతంగా ఉంచండి అని కన్నీటి పర్యంతమయ్యారు పోలీసులు మాకు తగిన రక్షణ కల్పించాలి" అని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ సభ్యుల నుండి వేధింపులు, ఆస్తుల వివాదాలపై పోలీసులు తగు చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## ఆర్థిక స్వయం సమృద్ధి పంచాయతీలను అదికంగా బలోపేతం చేస్తుంది

- ఎంపీపీ కిల్లి ఉషారాణి

- పంచాయతీ ఆర్థిక వనరులపై ముగిసిన శిక్షణా తరగతులు




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో 29 పంచాయతీ సర్పంచులకు , పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా తరగతులు శుక్రవారం నాడు ముగిశాయి. ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పంచాయతీ అభివృద్ధికి సంబంధించి ఆర్థిక వనరుల పెంపుదల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కిల్లి ఉషారాణి మాట్లాడుతూ ఆర్థిక స్వయం సమృద్ధి పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేస్తుందన్నారు. స్థానిక పన్నులు ,రుసుములు ,రోడ్లు , మార్కెట్ల నిర్వహణ , పంచాయతీకి సంబంధించిన ఖాళీ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేసి నిధులు సమకూర్చడం వంటివి పంచాయతీల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఆర్థిక వనరులు పెంపుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు , కార్యదర్శులు పాల్గొన్నారు.


## వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సంస్థాగత సమావేశ కార్యక్రమం



**ఆళ్లగడ్డ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రీజనల్ కోఆర్డినేటర్ మరియు మాజీ మంత్రివర్యులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ కాటసాని రామభూపాల్ రెడ్డి అధ్యక్షతన నంద్యాల పార్లమెంట్ పరిశీలకులు మరియు ఎమ్మెల్సీ శ్రీమతి కల్పలత రెడ్డి సమక్షంలో జిల్లా విస్తృత స్థాయి సంస్థాగత సమావేశంలో కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు శ్రీ గంగుల ప్రభాకర్ రెడ్డి మరియు మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన రవాణా శాఖ విశ్రాంత ఉద్యోగి ఎం చిన్నారావు

కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం ఘన నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు




**కాకినాడ జిల్లా ప్రతిపాడు మండలం ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు, తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం మానవతా దృక్పథంతో సేవ చేయడమే లక్ష్యంగా ఎంసిఆర్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని రవాణా శాఖ విశ్రాంత ఉద్యోగి మిద్దెం చిన్నారావు మీడియాకు తెలిపారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం నిర్మించిన షెల్టర్ వద్ద ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఘన నివాళులు అర్పించి చిన్నారావు సతీమణి మిద్దెం లక్ష్మి,కుమార్తె వీర వెంకటలక్ష్మి,అల్లుడు విద్యా సాగర్,కుటుంబ సభ్యులు పద్మ,అభి,కుట్టి,అప్పికొండ వీరబాబు తదితరులు వృద్ధులకు,వికలాంగులకు,బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారావు మీడియాతో మాట్లాడుతూ వృత్తి రీత్యా కాకినాడలో స్థిరపడిన తాను పదవీ విరమణ అనంతరం తన స్వగ్రామానికి ఏదొక సేవ చేయాలనే తపనతో ప్రత్తిపాడుకి మకాం మార్చి నిరాశ్రయులకి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం మున్ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని చిన్నారావు మీడియాకి తెలిపారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్మార్ట్ కార్డులు పంపిణి

**శిరివెళ్ల అక్టోబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ళ మండల పరిధిలోని విరారెడ్డి పల్లె గ్రామంలో స్తానిక ఎంఎల్ఏ భూమా అఖిల ప్రియ కు ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు శిరివెళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భం



గా కొండమడు గుల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులను వీరారెడ్డిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు 60 శాతానికి పైగా పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం విస్తరించరిండంలో నూతన ఒరవడికి నాంది పలికిందని ఈ స్మార్ట్ కార్డుల వల్ల నిత్యవసర సరుకుల పంపిణీ వేగవంతంగా జరుగుతుందన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల పౌరసరఫరాల శాఖ అందిస్తున్న నిత్యవసర సరుకులు సకాలంలో అందించబోతున్నట్లు సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలియపరచాలి.

కూటమినాయకులవిజ్ఞప్తి.

**అనంతగిరి మండలం. అక్టోబర్ 10. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** ప్రజా అభివృద్దే ధ్యేయంగా భావించి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అనేకసంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టింది. కానీ పథకాలుయొక్క వివరాలు ప్రజలకు చేరువు చేయడంలో స్థానిక మండల శాఖ అధికారులు కొంతమేర నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు కనబడుతుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలపరిధిలో 24. గ్రామ పంచాయతీ లు ఉన్నాయి. పంచాయతీల వారీగా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల వివరాలు ప్రజలకు వివరించడంలో అనంతగిరి మండల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అనంతగిరి మండల కూటమి నాయకులు వి.శంకర్రావు. రంజిత్ తదితరులు శుక్రవారం నాడు అనంతగిరిలో విలేకరులను కలిసి తెలిపారు. పంచాయతీలకు మంజూరైన నిధులతో పంచాయతీల పరిధి గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారోపంచాయతీ కార్యాలయాల్లో వివరాలుయొక్క బోర్డులుకూడా సంబంధితఅధికారులు ఏర్పాటుచేయకపోతే ప్రజలకు ఏ విధంగా సమాచారం తెలుస్తుందని నాయకులు ప్రశ్నించారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ఇంకా వైసీపీ పాలనలో ఉన్నారని ఉన్నారని వైసిపి నాయకులు చెప్పిందే చేస్తున్నారని. కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తే వైసిపి తో పాటు ఇతర పార్టీల నాయకులు మా పోరాటాలు. కృషి వల్ల నిధులు మంజూరు అయ్యాయని ప్రచారం చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని అధికారులు పథకాల యొక్క వివరాలు అభివృద్ధి పనులు యొక్క వివరాలు గ్రామ సభల ద్వారా ప్రజలకు తెలియపరచాలని విజ్ఞప్తి చేశారు. పథకాలు యొక్క వివరాలు కూటమి నాయకులుసమాచారం కోరితే సమాచారం ఇవ్వడానికి దాటవేస్తారని నాయకులుతీవ్రంగా ఆరోపించారు. వైసిపి మత్తులో నుంచి అధికారులు మేల్కొని విధులు సక్రమంగా నిర్వహించిప్రజలకు అందుబాటులో ఉండాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి మొదలుకొని మండల స్థాయి అధికారుల వరకు ఏ ఒక్క అధికారి స్థానికంగా ఉండరని మైదాన ప్రాంతాల నుండి రాక పోకలు జరుపుతూ కాలక్షేపం చేస్తున్నారు తప్ప. ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేసిన దాఖలు లేవని నాయకులు స్పష్టం చేశారు. అధికారులు పనితీరు మార్చుకొని అందుబాటులో ఉండకపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని గుర్తు చేశారు.

# శ్రీ నాగభూషణం డిగ్రీ కాలేజీలో పోలీస్ కళాజాగృతి బృందం నాటక ప్రదర్శన





**బద్వేల్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం బద్వేలు పిఎస్ పరిధిలోని శ్రీనాగభూషణం డిగ్రీ కాలేజ్ నందు "పోలీసు కళా-జాగృతి బృందం" ఇన్‌ఛార్జ్ జి.నరసరామ్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో "ఓయువతా. .మేలుకో" నాటక ప్రదర్శన నిర్వహించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, అనర్థాలు, సమాజంలోని రుగ్మతలు గురించి స్కిట్ మరియు పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా వుంటూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హితువు పలికారు. బద్వేల్ పట్టణ సిఐ లింగప్ప మాట్లాడుతూ మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం తెలియ జేయాలన్నారు. అలాగే విద్యార్థులతో "యువతా మేలుకో- మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు, మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం-భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు.

# ధాన్యం కొనుగోలు పై జాగ్రత్తలు తీసుకోవాలి

: మండల వ్యవసాయ అధికారి బాల త్రిపుర సుందరి.

**యలమంచిలి అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** ధాన్యం కొనుగోలు సమయంలో ఎటువంటి అవకతవకలు ఏర్పడకుండా రైతులు ఇబ్బంది పడకుండా ముందుగానే ధాన్యం కొనుగోలు పై జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి డి బాలత్రిపుర సుందరి తెలియజేశారు.ఎలమంచిలి మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ధాన్యం కొనుగోలు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని తద్వారా మాత్రమే రైతులు ధాన్యం కొనుగోలుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి నిర్వహించిన కనీసం మద్దతు ధర ధాన్యం ఏ రకమునకు పెంటాకి 2389 రూపాయలు అలాగే సాధారణ రకానికి 2369 రూపాయలు చొప్పున రైతులకు అందుతుందని తెలియజేశారు. ధాన్యంలో తేమ శాతం 17% ఉండేలా చూసుకోవాలని, చెడిపోయిన రంగు మారిన మొలకెత్తిన పురుగుతున్న ధాన్యం 5% శాతం, పరిపక్వం కానీ ముడుచుకుపోయిన వంకర తిరిగిన ధాన్యం గింజలు 3% శాతం ఉండేలా చూసుకోవాలని మీటింగ్ కి హాజరైన టెక్నికల్ అసిస్టెంట్లు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లతో తెలియ జేయడం జరిగింది. అలాగే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పాలకొల్లు అజ్మీర బద్దు వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసే అన్ని వాహనాలు కూడా జిపిఎస్ పరికరాలు కచ్చితంగా ఉండాలని అలాగే టెక్నికల్ అసిస్టెంట్లు మరియు డీఏవోలు కచ్చితంగా ఎప్పటికప్పుడు వెహికల్ కొరతను స్ప్రెడ్ షీట్ లో నమోదు చేసి రైతులు వాహనాల విషయంలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందుగానే తెలియజేయాలని తెలిపారు. అలాగే డిప్యూటీ తాసిల్దారు పి దేవిడ్సన్ వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ముందుగానే గన్ని



బ్యాగ్స్ కొరత లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు వారు టెక్నికల్ అసిస్టెంట్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు హెల్పర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రేష్ఠ పథకం ద్వారా ఇతర రాష్ట్రాల్లో చదివిన ఎస్సీ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి



ఎండ్లూరి లాజరస్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్

**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 10** కేంద్రప్రభుత్వ పథకమైన ఎన్టిఏ- శ్రేష్ఠ పథకం ద్వారా ఎన్నకై ఇతర రాష్ట్రాల్లో చదివిన ఎస్సీ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎండ్లూరి లాజరస్, పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, అరుంధతి ఫౌండేషన్(తిరుపతి) సభ్యులు ప్రసాద్ కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుకి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్ష ద్వారా ఉత్తమ ర్యాంక్ సాధించిన వారికి ప్రైవేట్ సిబిఎస్సి పాఠశాలల్లో సీట్లు కేటాయిస్తారన్నారు. శ్రేష్ఠ పథకం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే ఫీజులు మొత్తం చెల్లిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరం మూడువేల విద్యార్థులు ప్రవేశం పొందుతారని తెలిపారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీ.ఓ.ఎంఎస్.నం:20, వల్ల స్థానికేతరులుగా పరిగనిస్తున్నారు, తెలంగాణ ప్రభుత్వ జీ.ఓ.ఎంఎస్.నం:33 ని సవరించి కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులపిల్లలను మాత్రమే స్థానికులుగా పరిగనించేలా జీ.ఓ.నం:150 ఇచ్చి శ్రేష్ఠ బిడ్డలను ఉన్నత చదువుకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. తొమ్మిది నుండి ఇంటర్మీడియట్ వరకు ఏదైనా ఒక తరగతి ఇతర రాష్ట్రాలలో చదివిన విద్యార్థులను స్థానికేతరులుగా పరిగణిస్తుండటం మూలంగా ఇతర రాష్ట్రాల్లో చదివిన షెడ్యూల్డ్ కులాల బిడ్డలు నీట్, ఐఐటీ, ఐఐఐటి ,జెఇఇ, ఏపీఇఏపి సెట్, పీజీసెట్, రీసెర్చ్ సెట్, లాసెట్ లాంటి ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని వాపోయారు. ఆ జీ.ఓల కారణంగా ఇప్పటికే నీట్, ఇంజనీరింగ్ లలో ప్రవేశాలు కోల్పోయారని ఆవేదన వెలిబుచ్చారు. ఫీజు రియంబర్స్మెంట్, హాస్టల్ వసతి కల్పించక పోవడం వలన విద్యా సంస్థలకు ఫీజులు కట్టుకోలేక చదువులు నిలుపుదల చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తద్వారా నిరుద్యోగులుగా మారి కుటుంబాలకు, సమాజానికి భారంగా మారబోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఉమ్మడి రాష్ట్రాల్లోని 59 ఉపకులాల ఎస్సీల పై దయవుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన శ్రేష్ఠలాంటి ప్రత్యేక పథకాల ద్వారా ఎన్నికైన విద్యార్థులను స్థానికత అంశం నుండి మినహాయి పునిస్తూ విద్య ఉమ్మడి జాబితాలోని అంశం అయినందున రాష్ట్ర విద్యాసంస్థల్లో ప్రవేశాలు కల్పించి ఫీజు రియంబర్స్మెంట్ మరియు హాస్టల్ వసతులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ విషయంపై ఎంపీ స్పందిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో శ్రేష్ఠ విద్యార్థుల తల్లిదండ్రులు, అరుంధతి ఫౌండేషన్ సభ్యులు పక్కిరన్న, ప్రకాష్, ప్రసాద్, విజయభాస్కర్, మాధవరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ చిరంజీవి ని మర్యాదపూర్వకంగా కలిసిన

దేశాయ్ గురురాజారావు



**ఏమ్మిగనూరు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** నూతనంగా గ్రామీణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా భాద్యతలు తీసుకున్న చిరంజీవి ని మర్యాదపూర్వకంగా కలసిన దేశాయ్ నెట్వర్క్ అదినేత బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ముక్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మరియు సామాన్యప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలని వ్లిప్తిచేశారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు, నందవరం మండల బిజెపి నాయకులు కె శివ, దానియల్,నందవరం మండల సోషల్ మీడియా కన్వినర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన క్రాంతి కు అభినందనలు తెలిపిన మల్లెల తనయుడు



**ఎమ్మిగనూరు అక్టోబర్ 10(ప్రజా జ్యోతి ):** పట్టణం, డా. బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో నివాసమున్న సీనియర్ రిపోర్టర్ యస్. రాజేష్ బాబు కూతురు యస్. క్రాంతి 2025 సంవత్సరానికి సంబంధించి నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీ యందు ఎంబీబీఎస్ సీటు సాధించడంతో టిడిపి నేత, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారి తనయుడు మల్లెల జీవన్ సుశీల్, మాతృ శ్రీ మెడికల్ ఏజెన్సీ యం.డి.యు.గంగాధర్ లు శుక్ర వారం వారి గృహానికి వెళ్లి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. పేద ఇంటిలో విద్యా కుసుమం విరబూయడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రాంతి ఎంబీబీఎస్ పూర్తి చేసి పేద ప్రజలకు సేవ చేసి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. మల్లెల గ్రూప్స్ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు.

## సూపర్ జీఎస్టీ తో పేదలకు ఎంతో మేలు

- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ జీఎస్టీ పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , స్థానిక సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం మండల కేంద్రంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా లోపేద మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో గల దేశాలు అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్న సందర్భంగా ప్రతి పేద మధ్యతరగతి కుటుంబీకులకు కూడా చేయూతనివ్వాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ జీఎస్టీ ప్రతిఒక్కరికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ , వాళ్ళ రమణ, వార్డు మెంబర్లు కరిమజ్జి చంద్రినాయుడు , లంక రామారావు , పెద్ది చిన్నారావు , అప్పారావు , గొర్లే హరి , సీతారాం , భావరాజు అప్పారావు , కునిబిల్లి కనకరావు , సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ బాషా, శ్రీను , లావేటి రామారావు , అప్పలనాయుడు , మహంతి అప్పలనాయుడు , ఆరోగ్య శాఖ సిబ్బంది, అరుణ కుమారి గారు, స్థానిక పెద్దలు, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

## హృదయపూర్వక అభినందనలు

**నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి యాత్రలో మరో చారిత్రాత్మక మైలురాయి..**

**ముఖ్యమంత్రిగా 15 ఏళ్ళ సేవా ప్రస్థానం పూర్తి చేసిన గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక అభినందనలు..**




**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..**1995 సెప్టెంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలిసారిగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, రెండు పర్యాయాలుగా 8 ఏళ్లు 255 రోజులు, మూడవసారి 2014లో నవ్యాంధ్రప్రదేశ్ సీఎంగా 1816 రోజులు తాజాగా నాలుగోసారి 485 రోజులుగా రాష్ట్రానికి నాయకత్వం వహిస్తున్నారు.. మొత్తంగా సీఎంగా 15 ఏళ్ళ విశిష్ట సేవా కాలాన్ని నేడు పూర్తి చేశారు.నిత్యకృషీవలుడు, అలుపెరగని పోరాటయోధుడు, ప్రజల మనిషి, అభివృద్ధి ప్రదాత, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి, తెలుగువారి గర్వకారణమైన నాయకుడు గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక అభినందనలు.

## కొడుకుకు చదువు రాదని..ఉపాధ్యాయుడిని చితక బాదిన విద్యార్థి తండ్రి..!

**గోనెగండ్ల పోలీసులకు ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయుడు..!**



**గోనేగండ్ల మండలం అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలో గాజులదిన్నె గ్రామంలో ఎస్ జీ టి ఉపాధ్యాయుడు చిన్న బసవరాజు పై నాలుగవ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ తండ్రి రంగస్వామి దాడి చేశారు. చిన్న బసవరాజు బదిలీపై కోడుమూరుకు వెళ్లారు. గాజులదిన్నె పాఠశాల నుండి రిలీవ్ కావడానికి వెళ్లిన సందర్భంలో రంగస్వామి తన కొడుకు నాలుగవ తరగతి చదువుతున్న కనీసం తెలుగు చదవడానికి కూడా రావడంలేదని నా కుమారుడికి ఏం చదువు నేర్పావని ఉపాధ్యాయుడిని విచక్షణ రైతంగా చితక బాదారు. దీంతో ఉపాధ్యాయుడు గోనెగండ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి సిజె గవాయ్ పై దాడి యత్నాన్ని ఖండిస్తూ ఈనెల 13న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయండి

: చిన్న సుబ్బారావు మాదిగ

**గుంతకల్లు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజె గవాయ్ పై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 13న అనంతపురం లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ధర్నా నిర్వహించడం జరుగుతుంద ని, ఈ ధర్నాను ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ఇన్చార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా సమీక్ష సమావేశంలో భాగంగా శుక్రవారం గుంతకల్లు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ నందు గల అంబేద్కర్ భవనంలో ఎంఎస్పి జిల్లా గౌరవ అధ్యక్షులు సి. నరసింహులు మాదిగ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా నికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ, విశిష్ట అతిథులుగా ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఆదినారాయణ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు మంజునాథ మాదిగ హాజరై మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై మతోన్మాదులు దాడి అన్యాయమని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై మతోన్మాద అడ్వకేట్ ఒక రు కోర్టులో అందరూ చూస్తుండగానే దాడికి యత్నం చేయడం దేశంలో నెలకొన్న దుస్థితికి అద్దం పడుతుంద న్నారు. దీనికి కారణమైన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న



అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా ఈనెల 17న అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు జరపాలని, అలాగే ఈ నెల 23న చలో అమరావతి కార్యక్రమం అమరావతిలో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గుంతకల్లు మండల అధ్యక్షులు ఎం.రాజు మాదిగ, ఎమ్మెస్ పి గుంతకల్లు మండల అధ్యక్షులు బాలాంజనేయులు, నాయకులు మోండ్ల.కేశవ, ఉరవకొండ నియోజకవర్గ సీనియర్ నాయకులు కొత్తకోట ఎర్ర స్వామి,ఎల్లప్ప, తాడపత్రి నియోజకవర్గ సీనియర్ నాయకులు పుల్లయ్య మాదిగ, శేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గుంతకల్లు నియోజకవర్గం నాయకులు వీరాంజనేయులు, రాయదుర్గం నియోజకవర్గం శీను మాదిగ, గుమ్మ గుట్ట రాజు మాదిగ, యువసేన నాయకులు సవారప్ప మాదిగ, గుంతకల్లు ఎంఆర్పిఎస్ మండల అధికార ప్రతినిధి శివకుమార్, బుడగ జంగాల మండల ప్రచార కార్యదర్శి మంజునాథ్, కసాపురం రమేష్,మోహన్, యాడికి మండల అధ్యక్షులు బాలు మాదిగ, మండల ఉపాధ్యక్షు లు చిరంజీవి, ఎమ్మార్పీఎస్ వీడియోప్పనకల్లు మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాదిగ, వజ్రకరూరు సురేష్, బుడగ జంగాల పవన్ కుమార్, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు మన పితాని.



**పోదూరు, అక్టోబర్10,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పెనుమంట్ర మండలం నెలమూరు,ఓడూరు గ్రామాల్లో మాజీమంత్రి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ శుక్రవారం పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు వివరించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ నెలమూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. హరిజన స్మశానవాటిక, హిందూ స్మశానవాటిక సమస్యలను పరిష్కరించేందుకు గ్రామంలోని ప్రభుత్వ భూములను తక్షణమే సర్వే చేయాలని తహసీల్దార్కు ఆదేశాలు ఇచ్చారు. ఎన్టీఆర్ కాలనీ ప్రధాన రహదారి సమస్యను భూసేకరణ ద్వారా పరిష్కరించాలని ఆయన సూచించారు. అలాగే నెలమూరు పరిసర గ్రామాలకు లింక్ రోడ్లు, వంతెనలు, గ్రామంలోని సీసీ రోడ్లు, డ్రైనేజీ మరియు త్రాగునీటి సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. గ్రామ ప్రజల ప్రతి సమస్య పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని పితాని సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మండల స్థాయి అధికారులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నీలకంఠరావుపేటలో ఇంటింటి లార్వా సర్వే







సమాజ భాగస్వామ్యం తోనే మలేరియా జ్వరాల నియంత్రణ సాధ్యం

సబ్ యూనిట్ అధికారి జయరామయ్య

**రామాపురం అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** మండలంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లోవనజ రెడ్డి ఆధ్వర్యంలో సమాజ భాగస్వామ్యం తోనే దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు మలేరియా, పైలెరియా, డెంగీ, చికెన్గున్యా,మెదడువాపు జ్వరాలను నియంత్రణ మరియు వ్యాప్తి ని అరికట్టవచ్చు అని సబ్ యూనిట్ అధికారి జయరామయ్య అన్నారు. జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాల మేరకు రామాపురం మండలం లోని నీలాకంట రావుపేట గ్రామం లో ఫ్రైడే డ్రై డే లో భాగంగా స్థానిక పి. హెచ్. సి సిబ్బంది తో కలసి డాక్టర్కె. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి లార్వా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య మాట్లాడుచు ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదం. ఇటీవలే ప్రభుత్వం మలేరియా వ్యాధిని నోటిపైయబల్ డిసీస్ గా గుర్తింతించినది. తీవ్రజ్వరం, చలి,తలనొప్పి,నీరసం,వాంతులు,వికారం,కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం,శరీరం పై దద్దులు,రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని, సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదు. నివారణా చర్యలు-. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం .చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాలి. పందులను గ్రామానికి 5కి.మీ దూరంగా ఉంచాలి. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి .నీటి నిల్వలు పై మూతలు ఉంచాలి..ధోమతెరలు వాడాలి కిటికీలకు మెష్ కొట్టించాలి..ప్రతీ రోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసుకోవాలి. ర్యాలీ మరియు పిల్లలు ద్వారా మనవహారం ప్రతిజ్ఞ చేయించితినమి. ఈ కార్యక్రమం లో యం.ల్. హెచ్.పి.బి. రమ్య ఆరోగ్య కార్యాకర్తలు పి. క్రిస్టాఫర్. వై. అమరావతి. ఆశ కార్యాకర్త ఎస్. ఫ్యామిదా పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల ఘాట్ రోడ్డు పై బోల్తా పడిన భారీ ట్రక్ వెహికిల్ కంటైనర్...!



**సీతారామపురం అక్టోబర్ 10(ప్రజా జ్యోతి న్యూస్)** పోరుమామిళ్ళ నుంచి సీతారామపురం వచ్చే ఘాట్ రోడ్డు పై భారీ ట్రక్ వెహికిల్ పై నుంచి కంటైనర్ బోల్తాపడిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకున్నది. పోరుమామిళ్ల వైపు నుంచి సీతారామపురం మీదుగా కనిగిరి ప్రాంతంలో జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు కి భారీ ట్రక్ వాహనంలో జాతీయ రహదారి పనుల నిమిత్తం ఇనుప సామాగ్రి క్యాంపు కార్యాలయానికి తీసుకువస్తున్నా క్రమంలో మలుపులో ఈ ప్రమాద సంఘటన జరిగింది. దీంతో ఇంచుమించు మూడు నాలుగు గంటలు రోడ్డుపై వాహనాలు స్తంభించి ప్రయాణానికి అంతరాయం ఏర్పడింది. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. హైవే రోడ్డు నిర్వాహకులు తొలగింపు చర్యలు చేపట్టారు.

## జీఎస్టీ తగ్గింపు ధరలకే వస్తువులను కొనుగోలు చేయండి

– జీఎస్టీ 2.0 పై అవగాహన కల్పించిన ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** తగ్గించిన జీఎస్టీ ధరలకే వస్తువులను కొనుగోలు చేయాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు సూచించారు. కేంద్రబ్,రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసిన జీఎస్టీ 2.0 పై అవగాహన కల్పించారు. ఈ మేరకు పంచాయతీ ఈ.ఓ మోహన్ బాబు ఆధ్వర్యంలో పొందూరు మండల కేంద్రంలో ఎలక్ట్రానిక్ వస్తువులు , ఖాదీ వస్త్రాలు , మోటార్ వెహికల్స్ , చిన్న చిన్న వస్తువులు , నిత్యవసర వస్తువుల పై తగ్గిన జీఎస్టీ పై ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. జీఎస్టీ ధరలకు కాకుండా అదనంగా విక్రయిస్తే పిర్యాదు చేయాలని తెలిపారు. జీఎస్టీ లబ్ధిని ప్రతీ ఒక్క కుటుంబం పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాత జీఎస్టీ ధరలకు ,కొత్త జీఎస్టీ ధరలకు వ్యత్యాసాన్ని తెలుసుకుని వస్తువులను కొనుగోలు చేసుకునేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు,మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ,గోరింట సర్పంచ్ ప్రతినిధి చింతాడ వాసుదేవ రావు, దండా రవి ,సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు ,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 50 సంవత్సరాలు పూర్తిఅయిందనే సాకుతో పారిశుద్ధ్య కార్మికులను తొలగించడం అన్యాయం

జీవో నెంబర్ 138 ని సవరించాలి

చిరుద్యోగుల కడుపుకొడుతున్న విదానాన్ని రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




**మదనపల్లి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 50 సంవత్సరాలు పూర్తిఅయిందనే సాకుతో తొలగించడం అన్నాయని,తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను యదావిధిగా కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో తొలగించిన పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను నూతనంగా శానిటేషన్ కాంట్రాక్టర్ జోవో నెంబర్ 138 లో 50 సంవత్సరాలు పూర్తిఅయిందనే నిబంధనలు సవరించాలని , ఎలాంటి నోటీసులు కార్మికులకు ఇవ్వకుండా ఉన్నపలంగా కార్మికులను తొలగించడం దుర్మార్గమని,కార్మికుల పొట్టకొట్టే కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు శుక్రవారం ఆసుపత్రికి వచ్చిన డిసిహెచ్ఎస్ డాక్టర్. ఆంజినేయులును ఏఐటీయూసీ నాయకులు శానిటేషన్ వర్కర్స్ కలిసి మాట్లాడారని డిసిహెచ్ఎస్ కాంట్రాక్టర్ తో మాట్లాడి ఏ కారణంగా పారిశుద్ధ్య కార్మికులను తొలగించారో కాంట్రాక్టు ఏజెన్సీ నుంచి నోటీసులు ఇవ్వాలని కోరారు. పారిశుద్య కార్మికులకు జరిగిన అన్యాయంపై లేబర్ కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్లో 5 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మదనపల్లి పట్టణ కార్యదర్శి మాధవ్ ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, పట్టణ కార్యదర్శి తిరుమల, పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మి పార్వతి, అంజమ్మ, కృష్ణవేణి,లలిత, రాజమ్మ, రాజేశ్వరి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ గుంతకల్లు ఆధ్వర్యంలో ఎన్.ఎం.ఎం.ఎస్ పాఠ్యపుస్తకాల పంపిణీ




**గుంతకల్లు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు సుధీర్ కార్వా ఆధ్వర్యంలో రోటేరియన్ బచ్చు శ్రీవణ్ సహకారంతో శుక్రవారం కాసాపురం రోడ్డులోని సర్వేపల్లి రాధాకృష్ణ పాఠశాల విద్యార్థులకు (ఎన్.ఎం.ఎం.ఎస్) పాఠ్యపుస్త కాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూ. 5,000 విలువైన పాఠ్యసామగ్రి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసులు,టి. చిన్న రంగన్న, ఉపాధ్యాయ బృందం, రోటేరియన్ బచ్చు శ్రీవణ్ మరియు ఇతర రోటేరియన్లు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ సదుపాయం ద్వారా తమ విద్యలో మెరుగైన ఫలితాలు సాధించాలని అధ్యక్షుడు సుధీర్ కార్వా ఆకాంక్షించారు. రోటరీ క్లబ్ గుంతకల్లు సమాజ సేవా కార్యక్రమాల లో ముందంజలో కొనసాగుతూ విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తుందని కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలిపారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




**రాయచోటి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి తో కలసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. ఈగల్ క్లబ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతినెల స్కూల్లో, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలను విద్యాశాఖ, పోలీస్ శాఖ వారు సమన్వయం చేసుకొని మరింత అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు ఇంకా అవగాహన కార్యక్రమాలు పెంచాలని తెలిపారు.అదేవిధంగా తదుపరి జరగబోయే సమావేశంలో జిల్లా డీఈవో, ఇంటర్మీడియట్ విద్యాధికారులు, రైల్వే అధికారులు, ఏపీఎస్ఆర్టీసీ అధికారులు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ పై జిల్లాలో ఇప్పటివరకు 2110 గాను గ్రామాలలో1550, కాలేజీలు,ఉన్నత పాఠశాలలో 560 మరియు డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని జిల్లా మొత్తం 205కు గాను గ్రామాలలో 55, స్కూల్స్, కాలేజీలలో 150 అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. జనవరి 01 నుండి అక్టోబర్ 10 వరకు జిల్లా మొత్తంలో ఎనిమిది గంజాయి కేసులు పెట్టడం జరిగిందని 51.05 కేజీలు సీజ్ చేయడం జరిగిందని, 38 మంది నిందితులను గుర్తించడం జరిగిందని, వారిలో 33 మంది అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే సిసి టీవీ,డ్రోన్ల ద్వారా పర్యవేక్షించడం అదుపులోకి తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు.ఇంకా అవగాహన కార్యక్రమాన్ని పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికనుఉపయోగించుకుని డ్రోన్ల ద్వారా మారుమూల ప్రాంతాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను గుర్తించి వాటిని అరికట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.అనంతరం డ్రగ్స్ గంజాయి నేరం, డ్రగ్స్ వద్దు స్కిల్స్ ముద్దు, డ్రగ్స్ వద్దు బ్రో, వివిధ రకాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మసూదన్ రావు,రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్,జిల్లా అటవీ శాఖ అధికారి, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు , డి.ఎస్.పి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా అభివృద్ధికి అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్. కలెక్టర్ వి, వినోద్ కుమార్




**బాపట్ల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పురోభివృద్ధి కోసం అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హెూం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన దిశ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో 21 శాఖల పురోగతిపై సమీక్ష చేపట్టారు.పేదరిక నిర్మూలన, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎంపీ పేర్కొన్నారు. మాతృ, శిశు మరణాలు, నిరక్షరాస్యతను తగ్గించేందుకు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించి ఉపాధి కల్పించాలన్నారు. బాపట్ల జిల్లా రాష్ట్రంలో రోల్ మోడల్గా నిలిచేలా అధికారులు కృషి చేయాలని చెప్పారు.పర్యాటక రంగ అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ఆయన మాట్లాడుతూ, రూ.97 కోట్లతో సూర్యలంక బీచ్, రూ.88.43 కోట్లతో నిజాంపట్నం ఆక్వా పార్క్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే జలజీవన్ మిషన్ కింద రూ.167.48 కోట్లతో 403 పనులు పునరుద్ధరించాలని, ప్రజలకు ఇంటింటికి కుళాయి ద్వారా నీటి సరఫరా కల్పించాలని ఆదేశించారు. రూ.19.21 కోట్లతో మంజూరైన 64 పనులు ఇంకా ప్రారంభం కాలేదని పేర్కొంటూ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఒక లక్ష నిరుద్యోగ యువతకు శిక్షణలిచ్చి ఉపాధి కల్పించడమే లక్ష్యమని తెలిపారు. పక్కా గృహాల లేఅవుట్లలో రూ.94.26 కోట్లతో రహదారుల నిర్మాణంలో ఆలస్యం ఎందుకని ప్రశ్నించారు. గడచిన ఐదు నెలల్లో 1,413 ఇళ్లు పూర్తిచేయడం అభినందనీయమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద అదనపు సహాయం అందించాలని సూచించారు.అలాగే, బాపట్ల జిల్లా నుంచి అధికంగా ఆక్వా ఉత్పత్తులు వెలువడుతున్నాయని, ఈ రంగం అభివృద్ధికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. పంట కుంటలు, ఇంకుడుగుంటల నిర్మాణాల్లో జాప్యం లేకుండా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు ఎక్కువ ఉపాధి కల్పించాలని సూచించారు. సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 2,860 ఇళ్లకు సౌర విద్యుత్ వెలుగులు కల్పించామని చెప్పారు. చేనేత పార్క్ ఆక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్, ఐఏఎస్ మాట్లాడుతూ, జిల్లాను అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బాపట్ల జిల్లాను మూడో స్థానంలో నిలపడం లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని, పేదరిక నిర్మూలనకు అధికారులు కృషి చేయాలని తెలియజేశారు.ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ డి.ఆర్.ఓ జి. గంగాధర్ గౌడ్, ప్రకాశం జడ్పీ సీఈవో చిరంజీవి, గుంటూరు జెడ్పీ సీఈవో జ్యోతి బసు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేరాల నియంత్రణకు వేగవంతమైన చర్యలు
# పెండింగ్ కేసుల పరిష్కారంపై ఎస్పీ ప్రత్యేక దృష్టి

దీపావళి భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టాలని సూచనలు

పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం



**బాపట్ల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేరాల కట్టడి, కేసుల దర్యాప్తు, ప్రజా భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, దీపావళి భద్రతా చర్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఎస్పీ మాట్లాడుతూ, విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి పెండింగ్స్ తగ్గించాలని సూచించారు. ఫోక్సో, గంజాయి, మహిళ, మిస్సింగ్, ప్రాపర్టీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.దీపావళి సందర్భంలో మందుగుండు సామాగ్రి తయారీ, నిల్వ, విక్రయించే వారు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు పొందాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. అనుమతి లేకుండా స్టాక్ నిల్వ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అనుమతులు పొంది విక్రయాలు చేసిన వారు మిగిలిన సామాగ్రిని గృహాల్లో భద్రపరిచే అవకాశముందని, వాటిపై తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో డ్రోన్‌ల వినియోగం ద్వారా పేకాట, కోడిపందేలు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను గుర్తించి చర్యలు చేపట్టాలని తెలిపారు. నైట్ బీట్, పెట్రోలింగ్ పటిష్ఠంగా నిర్వహిస్తే దొంగతనాలు, అక్రమ రవాణా అరికట్టవచ్చునన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజల మనోభావాలను దెబ్బతీసే లేదా వర్గ విభేదాలు రేకెత్తించే పోస్టులు పెట్టిన వారిపై, సంబంధిత గ్రూప్ అడ్మిన్‌లపై కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామాన్ని ఒక కానిస్టేబుల్ లేదా హెడ్ కానిస్టేబుల్ పర్యవేక్షణలో ఉంచి గ్రామ స్థాయిలో ప్రజలతో అనుసంధానం కొనసాగించాలన్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించిన ఎస్పీ, ప్రతి గ్రామం, పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నేరాల విచారణలో అవి కీలకంగా మారుతున్నాయని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించాలని, ప్రజలు సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఉన్న శక్తి బృందాలు మహిళల భద్రతకు కృషి చేయాలని, శక్తి యాప్ గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యమని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాత్రి 1 నుంచి 5 గంటల మధ్య నిద్రమత్తు వల్ల జరిగే ప్రమాదాలు తగ్గించేందుకు ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో రేపల్లె, బాపట్ల, చీరాల డీఎస్పీలు ఏ. శ్రీనివాసరావు, జి. రామాంజనేయులు, ఎమ్.డి. మోయిన్, సిసిఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, డిసిఆర్బీ డీఎస్పీ బాలమురళీకృష్ణ, జిల్లా సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## సెంచరీ ప్యానల్ నూతన ఆరో ప్లాంట్ ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిలుగా టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి.

బద్వేల్ ఆర్డీవో..

గోపవరం ఎమ్మార్వో...



**గోపవరం అక్టోబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం నాడు గోపవరం మండలం లోని పి పి కుంట సమీపాన ఉన్న సెంచరీ ప్యానెల్స్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీలో బద్వేలు నియోజకవర్గ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కె.రితీష్ రెడ్డి పరిశీలించడం జరిగినది తదుపరి సెచురీ ప్యానల్స్ యొక్క నూతన అనుసంధానమైన ఆరో ప్లాంటు గోపవరం పరిధిలోని ప్రాజెక్టు కాలనీ. 2 లో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రితేష్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమం లో బద్వేల్ డివిజన్ ఆర్డిఓ చంద్రమోహన్. గోపవరంమండల ఎమ్మార్వో . మరియు సెంచరి ప్యానల్ కంపెనీ . కంపెనీ సిబ్బంది. గోపవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి అలాగే వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి . బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి . రామానాయుడు . తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరి రేవులను పరిశీలించిన తహసిల్దార్ లక్ష్మీ లావణ్య



**తాళ్లపూడి, అక్టోబర్10, ప్రజాజ్యోతి న్యూస్** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలంలో ఉన్న గోదావరి ఘాట్ లను పరిశీలించడం జరిగిందని తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో కొవ్వూరు నియోజకవర్గంలో ఉన్న రేవుల అభివృద్ధి పనులకు సంబంధించి పక్కా ప్రణాళికలతో కూడిన ప్రతిపాదనలు అధికారులు ఇప్పటికే సిద్ధం చేస్తున్నారు.2027 లో గోదావరి మహాపుష్కరాలు జరగనున్న నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాళ్లపూడి గోదావరి ఘాట్ లకు సంబంధించి ఏర్పాట్లు మౌలిక వసతులకు నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు. అనంతరం ఘాట్ల అభివృద్ధి, దేవాలయాలకు మరమ్మతులు తదితర అంశాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందించడం జరుగుతుందని అన్నారు

## ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి.



**పోడూరు, అక్టోబర్ 10,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఉపాధి హామీ పథకం అదనపు అధికారి కోట బాబురావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్మలూరు, పెనుమదం గ్రామ పంచాయతీ అమృత్ సరోవర్ చెరువుల వద్ద శుక్రవారం సర్పంచ్,గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ (ఒక రోజు ఒక గంట ఒకే సారి) శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా బాబూరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రారంబించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం లో భాగముగా మన పరిసరాలు శుభ్రం గా ఉండాలనీ,రోడ్లపైన,చెరువుల వద్ద చెత్త వేయకూడదని ఆయన తెలిపారు. పంచాయతీ వారు పంపే గ్రీన్ వెకిల్ ద్వారా చెత్త నుండి సంపద షెడ్ కు తరలించాలన్నారు.ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించడానికి కృషి చేయాలని కోరారు. పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ శ్రామికులు ,మేట్సు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'ప్రజా ఉద్యమం' పోస్టర్లు ఆవిష్కరణ చేసిన వైసీపీ నాయకులు.



**పోడూరు, అక్టోబర్10,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల 'ప్రజా ఉద్యమం' పోస్టర్లను ఆచంట నియోజకవర్గం లోని తూర్పు పాలెం వైయస్ఆర్సీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి శ్రీరంగనాథ రాజు ఆదేశాల మేరకు ఆవిష్కరించారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అక్టోబర్ 10వ తేదీ నుండి నవంబర్ 22 వరకు నియోజకవర్గంలో 50 వేల సంతకాల సేకరణ చేపట్టనున్నారు. అక్టోబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు, నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించనున్నారు. నవంబర్ 23న నియోజకవర్గాల్లో సేకరించిన సంతకాలను జిల్లా కేంద్రాలకు, నవంబర్ 24న జిల్లా కేంద్రాల నుండి పార్టీ కేంద్ర కార్యాలయానికి సంతకాల పత్రాలు అందజేయనున్నట్లు వారు తెలిపారు అనంతరం గవర్నర్‌కి కోటి సంతకాల పత్రాలను నివేదన రూపంలో అందజేస్తారని . మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరమౌతుందని వారు తెలిపారు.ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయిని, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుందని వారు తెలిపారు. దీనివల్ల ప్రజారోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని లక్ష కోట్ల విలువ చేసే ప్రజల ఆస్తులు ప్రైవేటుపరం అవుతాయన్నారు.ప్రైవేటు ఆసుపత్రులు ప్రజలను దోచుకునే అవకాశం ఏర్పడుతుందని ప్రజా నిధులతో నిర్మించిన సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన ప్రాథమిక హక్కుపై దాడిగా మేము భావిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. క్రొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యవస్థకు అప్పగించకూడదని అవి పూర్తిగా ప్రభుత్వ రంగాలలోనే నడపాలని . ప్రజా నిధులతో నిర్మించిన భవనాలు, ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాలని వారు డిమాండ్ చేశారు.ప్రతి జిల్లాలో నాణ్యమైన విద్య, వైద్యం, వైద్య సేవలు అందించే లక్ష్యానికి భంగం కలిగించకూడదని ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం కావాలని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేసినారు.

# వైఎస్సార్సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ







**- ఆవిష్కరించిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు**

**కవిటి , ప్రజాజ్యోతి న్యూస్ :** వైఎస్సార్సీపీ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు అక్టోబర్ 10 నుండి 22 నవంబర్ వరకు ప్రతి గ్రామం లో జరగబోయే కార్యక్రమాల షెడ్యూల్ అవగాహన కొరకు వైఎస్సార్ సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలిపోస్టర్ ఆవిష్కరణ కు వైసిపి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు కవిటి మండల కేంద్రంలో టౌన్ అగ్నికుల క్షత్రియ సంఘ భవనం నందు వైకాపా రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ , రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రవేటీ కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య కళాశాలలను ప్రవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టి వైద్య విద్యా వ్యవస్థను నాశనం చేసేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారన్నారు. నవంబర్ 24 నాటికి వైసిపి శ్రేణులతో కోటి సంతకాలు సేకరించి గవర్నర్ కు అందజేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రవేటీకరణను వైసిపి అడ్డుకుని తీరుతుందన్నారు. నియోజకవర్గం లో ప్రతీ ఒక్కరూ వారి వారి గ్రామాల్లో పట్టణాల్లో పార్టీ నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక అమలుపరచి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు పిరియా సాయిరాజ్ ,ఎమ్మెల్సీ నర్తు రామారావు , వైస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్,రాష్ట్ర వైఎస్సార్సీపీ పంచాయతీ రాజ్ సెల్ జాయింట్ సెక్రటరీ పూడి నీలాచలం, ఎంపీపీ బోర పుష్ప, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణరావు, జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, జెడ్పీటీసీ ప్రతినిధి ఉప్పాడ రాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాంపత్ని చిట్టి బాబు, మునిసిపల్ వైస్ ఛైర్పర్సన్ ఉలాల భారతీదివ్య, మాజీ ఎంపీపీ కారింగి మోహన్ రావు, బర్ల నాగభూషణం, వైస్ ఎంపీపీ లు గోపయ్య, దువ్వ వివేకానంద రెడ్డి, నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ నర్తు ప్రేమ్, టౌన్ ప్రెసిడెంట్, కాళ్ల సత్యం, కాళ్ల మదన్, జె . ఏ.సి కన్వీనర్లు జల్లు యుగంధర్, బాడా న శ్రీకృష్ణ,మండల పార్టీ ప్రెసిడెంట్ శిలగాన భాస్కర్ రావు, పొడుగు కామేష్, దున్న మాధవరావు, డొక్కరి బలరాం, లడ్డు కేశవ్ పాత్రో, నియోజకవర్గం సర్పంచులు, ఎంపీటీసీ లు, మునిసిపల్ కౌన్సిలర్ లు, సోషల్ మీడియా మిత్రులు,వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణపై పోరాడుతాం

**: పెనుమంట్ర ఎంపీపీ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కర్రీ వెంకటనారాయణ రెడ్డి (వాసు).**

**పెనుమంట్ర అక్టోబర్ 10 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు కర్రీ వెంకటనారాయణ రెడ్డి (వాసు ) మెడికల్ కాలేజీల విషయంలో రాజీలేని పోరాటం చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వై యస్. జగన్ మోహన్ రెడ్డి గురువారం నర్సీపట్నం నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను సందర్శించి కూటమి ప్రభుత్వానికి దీటైన సమాధానం ఇచ్చిన సందర్భంగా శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ "వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్ ను తూర్పు పాలెం పార్టీ క్యాంపు కార్యాలయంలో వైయస్సార్సీపి నాయకులు మాజీమంత్రి శ్రీరంగనాథరాజు ఆదేశాలతో ఆవిష్కరించారని తెలియజేశారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, ప్రజలతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపట్టింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ, కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టాం అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలో లాంఛనంగా ప్రారంభించమని.మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా,చంద్రబాబు పట్టించుకోవడం లేదని విమర్శించారు.ప్రజల సొమ్మైన ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టే విధంగా చంద్రబాబు ప్రవర్తిస్తున్నారని. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి తీసుకుని వచ్చిన 17 మెడికల్ కాలేజీలలో 10 మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రైవేట్ పరం చేయడం. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం కావడంతో పాటు, పేదల కోసం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు కాకపోవడం వల్ల పేదలకు వైద్య సేవలు దూరమవుతాయని అన్నారు.చంద్రబాబు నిర్ణయం వల్ల ప్రజా ఆరోగ్యానికి భంగం కలుగుతుందని.రాజ్యాంగబద్ధ స్పీకర్ పదవి నిర్వహిస్తున్న అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం మెడికల్ కళాశాల సంబంధించి అబద్ధాలు మాట్లాడడం దారుణమని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాల వద్ద కూటమి నేతలు మాట్లాడే అబద్దాలను ప్రజలకు తెలిసేలా చేశారని అభినందించారు. కూటమి నేతలు చేస్తున్న తప్పులను ఒప్పుకోకుండా, జగన్మోహన్ రెడ్డి పై నిందలు వేస్తున్నాని ఇలాంటి విషయాలను ప్రజలు గమనిస్తున్నారని.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను చంద్రబాబు ప్రైవేట్ సంస్థలకు అమ్ముకుంటూ, సొమ్ము చేసుకోవడం దుర్మార్గం. ప్రజలకు సంబంధించిన కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్తులను ప్రైవేటు పరం చేయడాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది.అక్టోబర్ 10వ తేదీ నుండి నవంబర్ 22వ తేదీ వరకు 42 రోజులపాటు అన్ని గ్రామాలలో, పట్టణాలలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ప్రజల నుండి సంతకాలు సేకరిస్తామని అన్నారు.అక్టోబర్ 28వ తేదీన నియోజకవర్గ స్థాయిలో, నవంబర్ 12వ తేదీన జిల్లా స్థాయిలో ర్యాలీ నిర్వహించి, ప్రజలలో అవగాహన కల్పిస్తాం. ప్రతి నియోజకవర్గంలో ప్రజల నుండి 60 వేల సంతకాల సేకరించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని. నవంబర్ 26వ తేదీ సేకరించిన కోటి సంతకాలను జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గవర్నర్ కి వినతి పత్రం రూపంలో అందజేయడం జరుగుతుందని. చంద్రబాబు మెడలు వంచి మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనుకకు తీసుకునే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని కొనసాగిస్తుందని.కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిత్యం ప్రజల పక్షాన నిలబడి శ్రీ రంగనాథరాజు ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని పోఅన్నారు.



# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం విజయవంతంగా ముగింపు



**రాయచోటి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజులపాటు ఎక్స్ప్లోరింగ్ ద ఫౌండేషన్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ అండ్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్ త్రు మిషన్ లెర్నింగ్ అంశంపై కొనసాగిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎఫ్ డి పి) శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం యూనివర్సిటీ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి సుమారు 38 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంతి, జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ) హాజరై, ఫ్యాకల్టీ అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు. ఆమె మాట్లాడుతూ, "విద్యా రంగం వేగంగా మారుతున్న ఈ కాలంలో అధ్యాపకులు నిరంతరంగా తమ జ్ఞానాన్ని అప్డేట్ చేసుకోవడం అత్యవసరం. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా ఉపాధ్యాయులు కొత్త పద్ధతులు, పరిశోధనా దృక్కోణం, మరియు ఇన్నోవేషన్ పై అవగాహన పెంపొందించుకోవాలి" అన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ విశ్వనాథరాజు మాట్లాడుతూ "ఈ ఎఫ్ డి పివిజయవంతంగా పూర్తి కావడం అధ్యాపకుల చురుకైన పాల్గొనుటకు నిదర్శనం. ఫ్యాకల్టీ నైపుణ్యాభివృద్ధి ద్వారా మాత్రమే అకడమిక్ ఎక్సలెన్స్ సాధ్యం అవుతుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రోగ్రామ్స్ను మరింత విస్తృతంగా నిర్వహించడానికి కళాశాల సంకల్పిం చిందని తెలిపారు." కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఎఫ్ డి పి ద్వారా అధ్యాపకులు సాంకేతికతను బోధనలో సమర్థవంతంగా వినియోగించే మార్గాలను నేర్చుకున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి విద్యా నాణ్యతను పెంచడమే కాకుండా, విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రేరేపించడానికి దోహదం చేస్తుందని అన్నారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ, "ఈ ఐదు రోజుల శిక్షణలో ప్రతి సెషన్ బోధనా నైపుణ్యాల విస్తరణ, పరిశోధన దృక్కోణం, మరియు ఆధునిక సాంకేతికతల అన్వయం వంటి అంశాలపై కేంద్రీకృతమైంది. యూనివర్సిటీ సహకారంతో ఇలాంటి ప్రోగ్రామ్స్ను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తాము" అన్నారు. ముగింపు సెషన్లో పాల్గొన్న అధ్యాపకులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఎఫ్ డి పి తమ బోధనా విధానాల్లో నూతన దృక్కోణాన్ని తీసుకువచ్చిందని, ఈ ప్రోగ్రామ్ ద్వారా సాధించిన జ్ఞానం విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందించడానికి ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ముగింపుగా ఎఫ్ డి పి సమన్వయకర్త డాక్టర్ ఏ. నరేష్ పాల్గొన్న అన్ని ఫ్యాకల్టీ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంలో సహకరించిన యాజమాన్యం, వనరుల వ్యక్తులు, మరియు యూనివర్సిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 2.0 జి ఎస్టీ అంటూ కూటమి డబ్బా తప్ప, ప్రజలకు ఒరిగిందేమి లేదు.రైతు సంఘం.

**పోడూరు /ఆచంట,అక్టోబర్ 10,, ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** 2.0 జీఎస్టీ వల్ల సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు, కూటమి డబ్బా కొట్టుకోవడం తప్ప అని కేవలం ధనవంతులకు ఏసీలు మోటార్ సైకిల్ కు మాత్రమే ఉపయోగపడుతుందని రైతు సంఘం నాయకులు నెక్కంటి కృష్ణ మూర్తి ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం సామాన్యులకు పనికివచ్చే నిత్యవసర, పాలు, మందులు వస్త్ర దుకాణాల వద్ద ఎమ్మార్పీ రేటు మీద జీఎస్టీ తగ్గింపు కాకుండా వారు కొనుగోలు చేసిన జీఎస్టీ ట్రాన్స్ఫర్ట్ లో కలిపి ఎంతవరకు వస్తుందని ప్రశ్నించారు. ఈ తరహాలో జిఎస్టి తగ్గిన తర్వాత ఆ వస్తువు ఎంతకు అమ్ముతున్నారు ప్రతి షాప్ దగ్గర బోర్డులు పెడితే సామాన్యులకు ఎంత మేలు జరుగుతుందో తెలుస్తుంది అన్నారు. ప్రస్తుతం జీఎస్టీ తగ్గింపు వల్ల వర్తకులకు మాత్రమే లాభం కలుగుతుందని, జనరిక్ మందులు తెచ్చి కొంతమంది వ్యాపారులు మందుల షాపులో మందు బిల్లలు పై ఉన్న రేటుకు విక్రయించడం వల్ల రు 50 కి అమ్మ వలసిన టాబ్లెట్స్ రు 150 కి అమ్మకాలు జరుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహాలో ప్రభుత్వం జనరిక్ మందుల పై జనరిక్ అనే ముద్ర వేస్తే కొంతవరకు సామాన్య ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు. చేనేత వస్త్రాలపై 40 శాతం రిబేట్ అని ప్రభుత్వం చెబుతుంది. జిల్లాలో చేనేత సొసైటీలు ఎక్కడెక్కడ ఉన్నాయి, ఆప్కో వస్త్ర దుకాణాలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే విషయాలు సమాచారం ద్వారా తెలియపరచాలన్నారు. ప్రతి వస్తువు పై అసలు రేటు కంటే ఎమ్మార్పీ రేటు ఎక్కువ గా ముద్రిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి వస్తుపై సరసమైన రేటు ముద్రించాలన్నారు. తరచు వ్యాపారస్తులపై నిఘా పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతిసాపు దగ్గర స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు మేలు చేకూర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## ముదునూరి మురళీరాజు తండ్రిని పరామర్శించిన రాజ్యసభ ఎంపీ బోస్



**కాకినాడ జిల్లా అక్టోబర్ 10(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు తండ్రి రామరాజును రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ శుక్రవారం ధర్మవరం మురళి రాజు నివాసంలో పరామర్శించారు.గత కొన్ని రోజులు క్రితం రామరాజుపై రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగా అక్రమ కేసు బనాయించిన సంగతి విదితమే.ఈ మేరకు పిల్లి బోస్, తనయుడు సూర్య ప్రకాష్ లు రామరాజును మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.అక్రమ కేసు విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఈ సందర్భంలో ముదునూరి రామరాజు, వైసిపి నాయకులు,శ్రేణులు తదితరులు ఉన్నారు.


## పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన రవాణా శాఖ విశ్రాంత ఉద్యోగి ఎం చిన్నారావు

**కుమారుడు వీర వెంకటరమణకి ఘన నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు**




**కాకినాడ జిల్లా అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం మానవతా దృక్పథంతో సేవ చేయడమే లక్ష్యంగా ఎంసిఆర్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని రవాణా శాఖ విశ్రాంత ఉద్యోగి మిద్దెం చిన్నారావు మీడియాకు తెలిపారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం నిర్మించిన షెల్టర్ వద్ద ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఘన నివాళులు అర్పించి చిన్నారావు సతీమణి మిద్దెం లక్ష్మి,కుమార్తె వీర వెంకటలక్ష్మి,అల్లుడు విద్యా సాగర్, కుటుంబ సభ్యులు పద్మ,అభి,కుట్టి,అప్పికొండ వీరబాబు తదితరులు వృద్ధులకు, వికలాంగులకు, బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారావు మీడియాతో మాట్లాడుతూ వృత్తి రీత్యా కాకినాడలో స్థిరపడిన తాను పదవీ విరమణ అనంతరం తన స్వగ్రామానికి ఏదొక సేవ చేయాలనే తపనతో ప్రత్తిపాడుకి మకాం మార్చి నిరాశ్రయులకి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం మున్ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని చిన్నారావు మీడియాకి తెలిపారు.

## మట్కా బీటర్లు అరెస్ట్ 6 సెల్ ఫోన్లు, 10,170 నగదు స్వాధీనం




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 10** టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం మట్కా బీటర్లను అరెస్టు చేసినట్లు టూ టౌన్ సిఐ సదాశివయ్య తెలిపారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ తనకు రాబడిన సమాచారం మేరకు శ్రీనివాస నగర్ కు చెందిన షేక్ గఫ్ఫార్ అలియాస్ గన్నా తన ఇంటి ముందు మట్కా జూదం ఆడుతూ మరియు మట్కా చీటీలను షేక్ కరీముల్ల, షేక్ నాయబ్, రఘు, సన్న ముత్యాలు, పొట్టిపాడు నీలాధర్, సయ్యద్ ఖాజా, సుబ్బయ్య అనువారి వద్ద షేక్ గఫ్ఫార్ అలియాస్ గన్నా అను మట్కా నిర్వాహకునికి సహకారం చేస్తున్నందుకు అందరినీ అరెస్టు చేసి వారి వద్ద ఉన్న మట్కా చీటీలను, 6 సెల్ ఫోన్ లను మరియు రూ: 10,170/- స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేయడమైనదని వివరించారు. షేక్ గఫార్ అలియాస్ గన్నా అనునతను పాత నేరస్థుడన్నారు. మట్కా జూదం మరియు గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక నేరాలను అదుపు చేయాలంటే కచ్చితంగా ప్రజల యొక్క సహకారం ఉండాలని, కావున ప్రజలు అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్న వ్యక్తుల గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేరును గాని, చిరునామా గానీ పేర్లు గానీ గోప్యంగా వుంచుతామని వివరించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com